ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
## స్టేట్ విజన్
STATE VISION
శనివారం 4-04-2026 పేజీలు : 16

## జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ను శాలువాతో సన్మానించిన...మున్సిపల్ చైర్మన్ బండారి అనూష సతీష్



బజార్ హత్నూర్, ఏప్రిల్ 3, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల పరిధిలోని పిప్పిరి గ్రామానికి ...రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క లు రానున్న నేపథ్యంలో ... శుక్రవారం జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు,మంత్రి వివేక్ వెంకట స్వామి, సలహా దారులు పి సుదర్శన్ రెడ్డి,లు ఏర్పాట్లను పరిశీలించడానికి వచ్చిన సందర్భంగా ఆదిలాబాద్ మున్సిపల్ చైర్మన్ బండారి అనూష సతీష్ మంత్రి జూపల్లి కృష్ణారావు ను శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బజార్ హత్నూర్ మండల కన్వీనర్ జల్కే పాండురంగ, తది తరులు పాల్గొన్నారు.

## నాడు డిప్యూటీ సీఎం చేతుల మీదుగా శంకుస్థాపన..

➔ మూడేళ్లు కావస్తున్న నేలమీదకు రాని బీటీ రోడ్డు పనులు..

➔ మండలంలో బీటీ రోడ్డు కోసం తండాల,గూడాల ప్రజల ఎదురుచూపులు..

➔ ప్రజల్లో ఆవేదనతో పాటు సీఎం రేవంత్ రెడ్డి రాకతో కొత్త ఆశలు..

12 పేజీలో...



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 03,(విజన్ ఆంధ్ర) : ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలోని గంగాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల లక్ష్మినాయక్ తండా మరియు రాంపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని సోనేరావు గూడకు మంజూరైన బీటీ రోడ్డు పనులు శంకుస్థాపన దశలోనే నిలిచిపోవడంతో గ్రామ ప్రజల్లో తీవ్ర ఆవేదన వ్యక్తమవుతోంది. అయితే త్వరలో పనులు ప్రారంభమవుతాయన్న ఆశాభావంతో స్థానికులు ఎదురుచూస్తున్నారు.

తెలిసిన వివరాల ప్రకారం, 2023 సంవత్సరంలో అప్పటి సర్పంచ్ శ్రీరామ్ హయాంలో లక్ష్మినాయక్ తండాకు బీటీ రోడ్డు మంజూరు చేయబడింది. అలాగే రాంపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని సోనేరావు గూడకు మాజీ ఎంపీటీసీ సొంటకే గజానంద్ విన్నపంతో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుతం ఉన్న ఎంపీ నగేష్ ద్వారా మరో బీటీ రోడ్డు మంజూరు చేయబడింది. తదుపరి ప్రభుత్వం మారిన అనంతరం, 2024 ఆగస్టు 7న పిప్రి గ్రామంలో డిప్యూటీ సీఎం చేతుల మీదుగా ఘనంగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించబడింది. శంకుస్థాపన సమయంలో గ్రామ ప్రజల్లో అభివృద్ధిపై పెద్ద ఎత్తున ఆశలు చిగురించాయి. అయితే కార్యక్రమం జరిగినప్పటి నుంచి ఇప్పటివరకు పనులు ప్రారంభం కాకపోవడంతో స్థానికుల్లో నిరాశ నెలకొంది.

ఈ నేపథ్యంలో 2026 ఏప్రిల్ 6న సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా వచ్చి శంకుస్థాపన చేసే అభివృద్ధి పనులకు నిజంగా ప్రారంభమవుతాయా? లేక మళ్లీ శంకుస్థాపన రాయిపైనే పరిమితం అవుతాయా? అనే సందేహం ప్రజల్లో వ్యక్తమవుతోంది.

## ఆర్టీసీ బస్సు నుంచి జారిపడి
# వ్యక్తి మృతి



దౌల్తాబాద్,ఏప్రిల్ 3 (విజన్ ఆంధ్ర) : మండలంలోని తిర్మలాపూర్ గ్రామానికి చెందిన యాకటి నర్సింలు (43) ప్రమాదవశాత్తూ బస్సు నుంచి జారిపడి మృతి చెందిన ఘటన విషాదాన్ని మిగిల్చింది. వివరాల్లోకి వెళ్తే గజ్వేల్ ప్రజ్ఞాపూర్ బస్సు డిపోకు చెందిన బస్సులో ప్రయాణిస్తున్న నర్సింలు, దౌల్తాబాద్ మండలం హైమద్‌నగర్ గ్రామంలో ఎక్కి రాయపోల్ మండలం మాసాన్‌పల్లి స్టేజి వద్ద దిగాల్సి ఉంది. అయితే గమ్యస్థానానికి సమీపంలోకి రాగానే అనుకోకుండా జారిపడగా, బస్సు వెనుక చక్రం తలపై నుంచి వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. మృతుడికి ముగ్గురు మగ పిల్లలు ఉన్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## బాసర ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

➔ సుదర్శన్ రెడ్డి

➔ ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది

➔ ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి



6 పేజీలో...



### రాష్ట్ర మంత్రి వర్యులకు ఘన స్వాగతం పలికిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్

బజార్ హత్నూర్ ,ఏప్రిల్ 3 , (విజన్ ఆంధ్ర) : ఈ నెల 6 న ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలం పిప్పిరి గ్రామం వద్ద ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా నిర్వహించనున్న ముఖ్య మంత్రి, ఉప ముఖ్య మంత్రులు భారీ బహిరంగ సభ ఏర్పాట్లను పర్యవేక్షించడానికి వచ్చిన ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణా రావు, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ ,రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య సలహా దారులు సుదర్శన్ రెడ్డి, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావును హెలిపాడ్ వద్ద స్వాగతం పలికిన బోథ్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ .. అనంతరం సభ ఏర్పాట్లను పరిశీలించారు.. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తోనే పేదల సొంతింటి కల సాకారం



➔ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్

➔ రంగపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళు గృహప్రవేశం

➔ ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికిన స్థానిక సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

3 పేజీలో...

## అమరవీరుడు దొడ్డి కొమురయ్యకు ఘన నివాళి



చౌటకూర్ ఏప్రిల్ 03 ( విజన్ ఆంధ్ర) : తెలంగాణ సాయుధ పోరాట రైతాంగ వీరుడు, తొలి అమరుడు దొడ్డి కొమురయ్య కురుమ 99వ జయంతి సందర్భంగా సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో కురుమ మండల అధ్యక్షులు శ్రీశైలం ఉపాధ్యక్షులు మాణిక్యంచిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చౌటకూర్ సర్పంచ్ పార్కల రాంరెడ్డి, యూత్ అధ్యక్షుడు నర్సింలు, కొల్కూరి మొగులయ్య, కార్యదర్శి గోపాల్, ప్రధాన కార్యదర్శి సురేష్, మాజీ మండల అధ్యక్షుడు మల్లేశం,సలహాదారులు సత్యనారాయణ, కోశాధికారి రాజు దమ్మి కృష్ణ,కొల్కూరి రవి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలోచల్లని త్రాగునీటి సౌకర్యం అధికారులు కల్పించాలి

### -ములుగు జిల్లా టిపిసిసిలీగల్ చైర్మన్ కిరణ్ వర్మ

వెంకటాపురం (నూగూరు) మార్చి 03( విజన్ ఆంధ్ర) ములుగు జిల్లా, వెంకటాపురం మండల వ్యాప్తంగా ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో మరియు మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మండల ప్రజా పరిషత్ కార్యాలయం, రెవెన్యూ కార్యాలయం, బ్యాంక్ లు, ప్రభుత్వహాస్పిటల్స్ రక్షక భటనిలయం తో పాటు వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో వివిధ గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ప్రతి నిత్యం ప్రజలు వివిధ సమస్యల పైన ప్రభుత్వ కార్యాలయాలకు రావడం జరుగుతుంది అని ,కావున ఈ వేసవికాలంలో ఎండలు ఎక్కువగా ఉంటున్నాయి కాబట్టి ,ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజలకు పరిశుభ్రమైన చల్లని త్రాగునీరు సౌకర్యం ఏర్పాటు చేయాలి అని,అలాగే ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో పంచాయతీ అధికారులు ప్రధాన కూడలిలో టెంట్లు వేసి ప్రజలకు త్రాగునీరు సౌకర్యం కల్పించాలని ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ అండ్ హ్యూమన్ రైట్స్ చైర్మన్ రాజా రాఘవ రాజు కిరణ్ కుమార్ వర్మ ఒ ప్రకటనలో శుక్రవారం తెలిపారు.

## యతిరాజారావు పార్కులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

**-మహిళలకు 2500 ,పింఛన్ లు పెంపు ఎప్పుడు.**
**-కొత్త పించన్ లు ఎప్పుడు ఇస్తారు.**
**-కట్టిన డబల్ బెడ్ రూములు ఎప్పుడు పంచుతారు.**
**-అధికారులకు మొర పెట్టుకున్న 7, 8, 9 వార్డు ప్రజలు.**

తొర్రూరు ఏప్రిల్ 03 (విజన్ ఆంధ్ర) తొర్రూర్ మున్సిపల్ పరిధిలోని ఏడు ఎనిమిది తొమ్మిది వార్డ్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమ స్థానిక యతిరాజారావు పార్క్లో జరిగినది. కార్యక్రమంలో కౌన్సిలర్లు 7 ,8 ,9 వ వార్డ్ కౌన్సిలర్ లు మాదుగుల భవాన లత అల్లం శ్యామల కిన్నెర కవిత సతీష్ వార్డ్ ప్రజలు అధికారులు పాల్గొన్నారు. వార్డు ప్రజలకు సమాచారం అందించలేదని అధికారులను నిలదీసిన ప్రజలు. మహిళలకు 2500 వృద్ధాప్య పింఛన్ 4000 వికలాంగుల పెన్షన్ 6000 ఎప్పటి నుంచి ఇస్తారు అని చెప్పాలని అధికారులను అడిగిన 7 8 9వ వార్డు ప్రజలు. చర్లపాలెం రోడ్డులో కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఎప్పుడు పంచుతారని స్పష్టమైన హామీ ఇవ్వాలని అధికారులను నిలదీసిన 7,8,9వ వార్డు ప్రజలు. అధికారులు మాట్లాడుతూ మీరు అడిగే ప్రశ్నలన్ని మాపై అధికారులకు చెప్పి మీకు ప్రభుత్వ పథకాల అందించేటట్లు చూస్తామని ప్రజాపాలన ప్రగతి పథంలో పాల్గొన్న అధికారులు ప్రజలకు స్పష్టమైన హామీ ఇచ్చారు. దీంతో రసా బసాక మారే కార్యక్రమం అధికారుల హామీ వల్ల కార్యక్రమం సజావుగా సాగింది. గ్యాస్ పైసలు 500 రావడం లేదని విద్యుత్ సమస్యలు ఉన్నాయని తాగునీరు సమస్య ఉందని ప్రజలు అధికారులకు తమ అర్జీలను చెప్పుకున్నారు. అధికారులు మరియొక డేట్ ప్రకారం ప్రజలందరికీ తెలిపి మరియొక కార్యక్రమం పెట్టాలని నిలదీయడంతో ఈ విషయం కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి మీకు సహాయ సహకారాలు అందించేటట్లు చూస్తామని అధికారులు అన్నారు.

## ఇంద్రానగర్ కాలనీలో మురికి కాలువల శుభ్రతకు శ్రీకారం

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా 99 రోజుల ప్రగతి కార్యక్రమం

కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), 03 ఏప్రిల్ 2026 : ప్రజా పాలన పట్టణ ప్రగతి 99 రోజుల కార్యక్రమంలో భాగంగా కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ ఇంద్రానగర్ కాలనీ 20 & 21వ వార్డుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా 20వ వార్డు కౌన్సిలర్ చిమ్ముల లలిత, 21వ వార్డు కౌన్సిలర్ మబ్బు రామరాజు సమక్షంలో ఉదయం 6 గంటల నుంచే కాలనీలో తిరుగుతూ ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. మున్సిపాలిటీ అధికారులతో కలిసి ప్రతి మురికి కాలువను పరిశీలించి, దశాబ్దకాలంగా శుభ్రం చేయని కాలువలను సుమారు 20 మంది మున్సిపల్ కార్మికులతో శుభ్రపరిచించారు. అలాగే కాలనీలో విద్యుత్ వైర్లకు అడ్డంగా ఉన్న ప్రమాదకర చెట్లను తొలగించే పనులు కూడా చేపట్టారు.

ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మురికి కాలువలపై ఎలాంటి శ్రద్ధ తీసుకోలేదని, ప్రస్తుతం కాంగ్రెస్ నాయకులు స్వయంగా వచ్చి శుభ్రత పనులు చేయించడం సంతోషకరమని పేర్కొన్నారు. అలాగే ఇంద్రమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన పేదలకు ఇళ్లు అందుతున్నాయని, కాలనీ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్న మున్సిపల్ చైర్పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్, జిల్లా అధికార ప్రతినిధి చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్లు చిమ్ముల లలిత, మబ్బు



రామరాజులకు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నిర్లక్ష్యంగా ఉన్న మురికి కాలువలను ప్రస్తుతం ప్రగతి ప్రణాళికలో భాగంగా శుభ్రం చేస్తున్నామని చెప్పారు. ఇకపై ప్రతి 10 నుంచి 15 రోజులకు ఒకసారి కాలువల శుభ్రత చేపడతామని, కాలనీల్లో ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరంతరంగా కొనసాగుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్లు అందజేస్తామని ఆయన స్పష్టం చేశారు.

# వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి..

**మరిపెడ ఎస్సై వీరభద్రరావు..**

**హెల్మెట్ ధరించి ప్రయాణించే వారికి ప్రత్యేక కృతజ్ఞతలు..**

మరిపెడ , విజన్ ఆంధ్ర : ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాపాయం నుండి రక్షణ పొంది, సురక్షితంగా గమ్యస్థానాలు చేరుకోవాలని మరిపెడ ఎస్సై వీరభద్రరావు పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ శబరిష్ ఆదేశాలనుసారం మండలంలోని ఉల్లెపల్లి, తాళ్ళఊకల్, మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని 8, 9 వ వార్డుల్లో 100% హెల్మెట్ ధరించి ప్రయాణించేలా మరిపెడ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన, ర్యాలీలు చేపట్టారు. ఈ సందర్భంగా హెల్మెట్ ధరించి ప్రయాణించే వారికి ఎస్సై వీరభద్ర రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనాలపై సురక్షితంగా ప్రయాణం సాగించేందుకు ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. ప్రతి సంవత్సరం చాలామంది వాహనదారులు రహదారి ప్రమాదాలలో కేవలం హెల్మెట్ ధరించని కారణంగా మరణిస్తున్నారని అన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం రహదారి ప్రమాదాలలో తలకు తీవ్ర గాయాలపాలై



'గోల్డెన్ అవర్స్" లో చికిత్స అందక విలువైన ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. ఇప్పటికైనా హెల్మెట్ ధరించడం అలవాటు చేసుకుని కుటుంబానికి భరోసా కల్పించేలా రక్షితమైన ప్రయాణం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ముధోల్ నియోజకవర్గానికి మహర్దశ

**6న సింఎం రాకతో అభివృద్ధి పై ఆశలు**

**ఆలయ పునర్నిర్మానం పట్ల భక్తుల్లో ఆనందం**

**180కోట్ల రూపాయల నిధులు బాసర మాస్టర్ ప్లాన్ కు**

**200 కోట్ల రూపాయల నిధులు ముధోల్ ఇంటిగ్రేటెడ్ స్కూలుకు**

ముధోల్ :ఏప్రిల్ 03:విజన్ ఆంధ్ర : దశాబ్ద కాలానికి పైగా అందరి ఆశలు బాసర ఆలయ పునర్నిర్మాణం జరగాలని, ఈనెల 6న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాసరకు రావడం శంకుస్థాపన చేయడంతో ఇక అమ్మవారి క్షేత్రం లో అభివృద్ధి జరుగుతుందన్న ఆనందం భక్తుల్లో నెలకొంది. గతంలో ఉన్న పాలకులు బాసర ను నిర్లక్ష్యం చేశారని అమ్మవారి క్షేత్రాన్ని అభివృద్ధి చేయాలని శాసనసభ్యుడిగా ఎన్నికైన అప్పటినుంచి పట్టు వదలని విక్రమార్కునిలా ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అసెంబ్లీలో పదేపదే ప్రస్తావించడం, ముఖ్యమంత్రి, మంత్రులను కలవడంతో శంకుస్థాపనకు బీజం పడింది. పుష్కరాలపై ముఖ్యమంత్రి నిర్వహించిన అధికారిక సమావేశంలో ఎమ్మెల్యే పవార్ రామరావ్ పాల్గొనడంతో మరింత ప్రాధాన్యత ఏర్పడింది. బాసరకు నిధులు మంజూరు అయ్యాయని సీఎం తెలియజేయడంతో అక్కడే అధికారిక సమావేశంలో ఉన్న ఎమ్మెల్యే కృతజ్ఞతలు చెప్పి, మా ముధోల్ నియోజక వర్గానికి ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఇవ్వాలని, నియోజకవర్గం చాలా వెనుకబడిందని, పాఠశాల మంజూరు చేస్తే, మీ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని సీఎంకు విన్నవించడంతో ఆగ మేఘాల మీద ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు 200 కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేయడంతో ఎమ్మెల్యే పటేల్ ఒప్పించి,మెప్పించి నియోజకవర్గానికి 380 కోట్ల రూపాయలు తేవడంలో సఫలీకృతుడు అయ్యాడని చెప్పవచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కేటాయిస్తున్నప్పటికీ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ హయంలో బాసర ఆలయ పునర్ నిర్మాణం జరగడం, ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటు వంటి పనులు పూర్తయితే చిరస్థాయిగా నిలిచిపోతాయి. ముధోల్ లోని ఐ హాస్పిటల్ ముందు ఉన్న 15 ఎకరాల్లో ఇంటిగ్రెటెడ్ పాఠశాల నిర్మాణం జరగనుంది. 200 కోట్ల రూపాయల నిధులతో, కార్పొరేట్ పాఠశాలకు దీటుగా అన్ని అంగులతో స్కూల్ ఏర్పాటు కానుంది. హై టెక్నాలజీ తో కూడిన ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటు అయితే ఆ పాఠశాలలో 3 వేల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తారు. ఈ పాఠశాల ముధోల్ ప్రాంతానికి తలమానికం కానుంది. అదేవిధంగా బాసర ఆలయం రాజగోపురాలు, అత్యధిక హంగులతో ఆలయ నిర్మాణం జరిగితే, అమ్మవారి క్షేత్రానికి మరింత భక్తులు రానున్నారు.

# పిచ్చి కుక్క దాడిలో చిన్నారికి గాయాలు

**- "వీధి కుక్కల తో భయం భయం" అని ముందే చెప్పిన "విజన్ ఆంధ్ర"**

**- ప్రాణాపాయ స్థితి లో చిన్నారి**

**- ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజల మొర**



నకిరేకల్ ఏప్రిల్ 3(విజన్ ఆంధ్ర ):నల్గొండ జిల్లా నకిరేకల్ మున్సిపాలిటీ లో పిచ్చికుక్కల స్వైర విహారం ముందే చెప్పిన విజన్ ఆంధ్ర, పట్టించుకోని అధికారులు, నాలుగు సంవత్సరాల అబ్బాయి శరత్చంద్ర పై వీధిలో ఆడుకుంటుండగా దాడి చేసిన పిచ్చి కుక్క, ఈ దాడితో చిన్నారి ముఖంపై భారీగా గాయాలు అపస్మారక స్థితిలో పడిన శరత్చంద్ర, హుటాహుటిన ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించిన నానమ్మ తాత. తీవ్ర గాయాలు అయ్యిన చిన్నారి శరత్ చంద్రకు ప్రధమ చికిత్స చేసి హైదరాబాద్ నీలోఫర్ ఆస్పత్రికి తరలింపు కుక్కకు పిచ్చి లేచి అందరినీ కరుస్తుందని ఎవరూ పట్టించుకోవట్లేదు అని ఆవేదన చెందిన చిన్నారి శరత్చంద్ర తల్లిదండ్రులు , ఎవరికీ ఎన్నిసార్లు చెప్పిన పట్టించు కోవట్లేదు అని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పదించి వీధి కుక్కల విషయం లో తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# కారేపల్లిలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

కారేపల్లి,ఏప్రిల్ 03(విజన్ ఆంధ్ర) : సింగరేణి మండల కేంద్రంలోని పెంట్రోల్ బంక్ సమీపంలో ఉన్న రోమన్ క్యాథలిక్ చర్చిలో శుక్రవారం ఫాదర్ రెవరెండ్ ప్రకాష్ ఆధ్వర్యంలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఫాదర్ ప్రకాష్ ఏసుక్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలకు సంబంధించి క్రైస్తవ సహౌదరి,సహౌదరులకు దైవ సందేశాన్ని వివరించారు.గుడ్ ఫ్రైడే సంధర్భంగా కారేపల్లి విచారణ పరిధిలోని విశ్వాసులు అందరూ కారేపల్లి ఆర్సీఎం చర్చి నుండి మొదలుకొని నిర్మల స్కూల్,అంబేద్కర్ సెంటర్, సినిమాహల్ సెంటర్,బస్టాండ్ సెంటర్ నుండీ వరకు శిలువమార్గం చేస్తూ పాదయాత్రగా వెళ్లారు.అనంతరం వారితో కలిసి రోమన్ క్యాథలిక్ చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి ఏసుక్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలకు సంబంధించి క్రైస్తవ సహౌదరి, సహౌదరులకు దైవ సందేశాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో నిర్మలా స్కూల్ సిస్టర్స్ జ్యోతి,పినీల,ఉపదేషులు ప్రసాద్,వీరభద్రం,బాలస్వామి,సునీత,సుజాత, అనిత,సంగస్టులు రత్తయ్య, బస్వకుమార్, నాగభూషణం,బయ్య



నాగేశ్వరావు,సిలుముల ప్రశాంత్ శ్రీను,కుమార్,జయమ్మ,పద్మ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో భవాని మాతా ఆలయ ద్వితీయ వార్షికోత్సవం

## బిల్కల్ గ్రామంలో వైభవంగా అభిషేకాలు, బోనాలు

మర్పల్లి, ఏప్రిల్ 03 (విజన్ ఆంధ్ర):వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల పరిధిలోని బిల్కల్ గ్రామంలో వెలసిన భవాని మాతా ఆలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం అత్యంత భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.వార్షికోత్సవం పురస్కరించుకుని ఉదయం నుండే భక్తులు ఆలయానికి పోటెత్తారు. అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. మహిళలు అత్యంత నిష్ఠతో బోనాలను సమర్పించి తమ మొక్కులను తీర్చుకున్నారు. మంగళవాయిద్యాలు, భక్తి కీర్తనల మధ్య అమ్మవారి నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది.పూజా కార్యక్రమాల అనంతరం మధ్యాహ్నం భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ వేడుకకు బిల్కల్ గ్రామం నుండే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు మరియు



గ్రామస్తులు సమన్వయంతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు. భక్తి ప్రపత్తులతో నిర్వహించిన ఈ వార్షికోత్సవంతో బిల్కల్ గ్రామంలో పండుగ వాతావరణం సంతరించుకుంది. మహిళలు గ్రామ యువకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే పేదల సొంతింటి కల సాకారం !!

**- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**- రంగపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళు గృహప్రవేశం.**

**- ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికిన స్థానిక సర్పంచ్,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**

నందిగామ:ఏప్రిల్ 03(విజన్ ఆంధ్ర న్యూస్) : తెలంగాణలో ఇందిరమ్మ లబ్ధిదారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే పేదల సొంతింటి కల సాకారం అవుతుందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. నియోజకవర్గంలోని నందిగామ మండల పరిధిలోని రంగపూర్ గ్రామంలో శుక్రవారం స్థానిక సర్పంచ్ గోవు అంజమ్మ ఆధ్వర్యంలో చెన్నమ్మ నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశానికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు.

అనంతరం ఇంటి యజమానులకు చీర సారె పెట్టి పెద్దన్నగా ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో పేదల సొంత ఇంటి కల సాకారం చేస్తూ,ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు మహత్తరంగా జరుగుతున్నాయనీ అన్నారు.సొంత ఇల్లు పొందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు కొత్త వస్త్రాలు అందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.. నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల పండుగ వాతావరణం నెలకొందని అన్నారు.గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లారని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట మేరకు మహిళాలకు ఉచిత బస్సు ప్రయాణం,రూ.500 లకు గ్యాస్ సిలిండర్,రూ.10 లక్షల వరకు ఆరోగ్య శ్రీ,కొత్త రేషన్ కార్డులు,సన్న బియ్యం పంపిణీ , రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం విజన్ 2047 దేశానికి ఓ రోల్డ్ మోడల్ అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపి శివశంకర్ గౌడ్,ఉపసర్పంచ్ బసవరాజ్,మాజీ సర్పంచ్ ఎనుగొండ రమేష్ గౌడ్,సిడి తాండ సర్పంచ్ గబ్రు చౌహాన్,మాజీ సర్పంచ్ జటావత్ రాజు నాయక్,వార్డు సభ్యులు జింకల రామచంద్రి,తోట అవినాష్,నవపేట శ్రీను,కావలి రాధ అంజయ్య,రాఘవేందర్, చందు,ముచ్చర్ల శ్రీరాములు,నాయకులు తులిసి రామ్ నాయక్,వనుల బుచ్చయ్య, జ్ఞానేశ్వర్,గోవు రవికుమార్,శివయ్య,నవపేట్ రవీందర్ గౌడ్,కల్వకోలు శేఖర్ గౌడ్,మండల ఎస్టీసెల్ అధ్యక్షుడు శ్రీను నాయక్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సీతారామచంద్రస్వామి గరుడ సేవ

గంభీరావుపేట ఏప్రి ల్ 3 (విజన్ ఆంధ్ర) గంభీరావుపేట మండల కేంద్రంలో శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రోజున ఉదయం హోమం , బలిహరణం లో భక్తులు పాల్గొన్నారు, ఎనిమిదవ రోజు స్వామివారికి ఆలయంలో ప్రత్యేక పూజలు అనంతరం ఆలయం నుండి బయలుదేరినస్వామివారిని ఉదయం గరుడ వాహనంపై సీతారామస్వామి ని గ్రామ పురవీధుల గుండా ఊరేగించారు పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారికి మంగళ హారతులు ఇచ్చి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భక్తులు మొక్కులు చెల్లించుకొని కట్న కానుకలు చదివించారు. ఆలయ కమిటీ భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకున్నారు.

# జోర్దార్ గా కొనసాగిన శ్రీ నిమిషంభ దేవి ఆలయంలో పూజలు - అన్నదానం

బాల్కొండ విజన్ ఆంధ్ర (ఆర్. సి ) ఏప్రిల్ 03:"అలకొండ పురి రమ్య నగ్రై: నవబి రావృతా ! తత్రేషా తు మహాదేవి నిమిషాంబా ప్రతి ష్ఠితా : !! (తొమ్మిది ఏతైనా నల్ల రాల్ల కొండల చేత చుట్టబడి ఉన్న అందమైన అల్లకుండ,వల్లకొండ, ఏ బాల్కొండ అనే గ్రామంలో మహా శక్తి అయిన శ్రీ నిమిషంబ దేవత పూర్వములోనే ప్రతిష్టించ బడినది)కుమారి బ్రహ్మ రౌతు సంయుక్త పుట్టిన రోజు సంద ర్భంగా శ్రీ నిమి షంబ దేవి అల్ల కొండలోని అమ్మ వారి సేవలో అమ్మవారికి అభిషేకం తో పాటు విశేష పూజలు జరిగాయని ఆలయ పూజారి బి. కృష్ణ రావు జోషి తెలిపారు.ఏప్రిల్ నెల టోకెన్ నం (74) అన్నదానాన్ని బాల్కొండ కు చెందిన శ్రీ నిమి షంభ దేవి సేవకులైన వశిష్ఠ మహాముని గోత్రానికి చెందిన బ్రహ్మ రౌతు నర్సింగ్ రావు కుటుంబంలోని నర్సింగ్ రావు, మణెమ్మ మానే రావు, శ్రవణ్ కూమార్, శిరీష,బి. ఆర్. సంయుక్త, బి.శాత్విక,లింబష్, పావని సుధా,నరేష్ కుమార్, ప్రణతి, సమీక్షా, బి. ఆర్. నర్సింగ్ రావు తల్లి గారి రూపంతో పాటు పూర్వ దైనందిన అలవాట్లతో మల్లి బి. ఆర్. సమీక్షా జన్మించిన సందర్భంగా ఆలయంలో అన్న దానం చేశారని పూజారి బి కృష్ణ రావు తెలిపారు. శుక్రవారం రోజు జరిగిన పూజ కార్యక్రమాల్లో ఆది లాబాద్, నిర్మల్, నిజామాబాదు, జగిత్యాల నుండి భక్తులు హాజరై అమ్మ వారికి ఒడి బియ్యాలు సమర్పించు కున్నారు. అమ్మవారి సేవల్లో భాగంగా వంట వార్పు కార్యక్రమంలో బి. సత్యనారా యణ,బి.లింబేష్,బి. శ్రీనివాస్, బి.జనార్దన్, బి. నరేష్, బి.గంగా ధర్ (చౌదరి), శ్రీమతి బి. ఆర్. మణెమ్మమానే రావు,బి. ప్రణతి, బి. సునీత,బి. జయచిత్ర, బి. భవాని, బి. పోసాని, బి. పప్పి,బి. గోపి, సత్వావే సంతోష్ కుమార్, ఏం. నాగేశ్వర్, పోలకొండ శ్రీకాంత్,జమున, స్వాతి తది తరులు పాల్గొన్నారు.

భక్తులకు విజ్ఞప్తి .. ఈ నెల 26 ఆదివారం అమ్మ వారి జన్మ దినం సంద ర్భంగా అన్నదానం ఆలయశీ ద్వారా నిరహిస్తామని అలాగే మే నెల టోకెన్ నెం (75) మొదటి శుక్రవారం తేదీ 01-05-2026 న నిర్మల్ జిల్లా సారంగాపూర్ కు చెందిన కె. రాజేందర్ రెడ్డి దంపతుల మే నెలలో వివాహ సందర్భంగా అమ్మవారికి ఒడి బియ్యం తో పాటు అన్నదానం చేస్తున్నారని అలాగే జూన్ నెల 2026,టోకెన్ నం (76) మొదటి శుక్రవారం నుండి డిసెంబర్ 2026 నెల టోకెన్ నం (82) వరకు ప్రతి నెల మొదటి శుక్రవారాల్లో అన్నదానం చేయాలనుకునే కుటుంబాలు తమ కుటుంబ పేర్లు, గోత్రాలు మరియు కుటుంబ సమూహక గ్రూప్ ఫోటోలతో 9666759297 నంబర్కు ఫోన్ చేసి టోకెన్ నంబర్ పొందాలని ఆలయ సేవకులు కోరుచున్నారు.అలాగే శ్రీ నిమిషంబ దేవి అమ్మకు – సేవ చేయడానికి పెద్దరికానికి పదవులు అవసరం లేదని – అమ్మ సేవ చేయడానికి అమ్మ అజ్ఞా ఉండాలే తప్ప పదవులు ముఖ్యం కాదని, ఇందులో భాగంగానే 2001 నుండి ఈ అమ్మవారికి అందరూ సేవలు చేసుకోవచ్చని ఆలయ సేవకు లైన బి.ఆర్. నర్సింగ్ రావు, బి.గంగా ధర్ (చౌదరి), బి.సత్య నారా యణ,బి, చిన్న గంగాధర్, బి. గోపి, జనార్దన్ (వెంకమ్మ )బి. జగదీశ్వర్, బి. రాహుల్,బి శ్రీనివాస్,బి.వరుణ్, బి.నరేష్,బి.కమల్, బి.మనోజ్, మరియు బి.నితిన్, అమ్మ సేవకూలమైన మేము సమిష్టితో ఉత్తర / దక్షిణ సింహ ద్వారం చేయించ డానికి ముందుకు వెళ్తున్నా మని ఈ మంచి కార్యక్రం లో శ్రీ నిమి షంబదేవి భక్తులు ఎవరైనా ఉంటె ఆలయ సేవకు లుగా "ఒక టీం" గ ఏర్పడి నిధులు జమ చేసుకొని మీ వద్దనే ఉంచుకొని ఖర్చుల్లో భాగస్వా ములు కాగలరని వారు సంయు క్తంగా విజ్ఞప్తి చేసారు.



# సిలువ యాగం.. త్యాగ నిరతికి నిదర్శనం

## ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

పెన్ పహాడ్, ఏప్రిల్ 3( విజన్ ఆంధ్ర ) లోకరక్షకుడు ఏసుక్రీస్తు మానవాళి పాప విముక్తికై తన ప్రాణాలను బలిదానం చేసిన రోజైన 'గుడ్ ఫ్రైడే' పర్వదినాన్ని మండల వ్యాప్తంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వెలిదండ విచారణాధికారి పాస్టర్ విజయ్ కుమార్ నేతృత్వంలో చీదేళ్ల, చెట్ల ముకుందాపురం, తిమ్మారెడ్డి గూడెం, కొక్కిరేణి, వెలిదండ, కోనాయి గూడెం గ్రామాలలో ఆర్.సి.ఎం చర్చి ఆధ్వర్యంలో నిర్వహించిన సిలువ యాత్ర కార్యక్రమాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.

గ్రామ వీధుల్లో నిర్వహించిన ఈ ప్రదర్శనలో ఏసుక్రీస్తు పడిన శ్రమలను, సిలువ యాత్రను కళ్ళకు కట్టినట్లుగా ప్రదర్శించి భక్తులను అబ్బురపరిచారు. ఏసుక్రీస్తు పాత్రలో రాయిరాల జానయ్య, కిలాత్ రాజుగా రాయిరాల బాలరాజు తమ నటనతో భక్తులను భక్తి పారవశ్యంలో ముంచెత్తారు. బంట్లుగా వాస గోపయ్య, రాయిరాల రవి, రాయిరాల ప్రసాద్, రాయిరాల రమేష్, రాయిరాల రాజశేఖర్ పాత్రలు పోషించి ఆనాటి చారిత్రక ఘట్టాలను సజీవంగా ఆవిష్కరించారు. యేసుక్రీస్తు త్యాగాన్ని స్మరిస్తూ సాగిన ఈ కార్యక్రమంలో వరకాల ఆనంద్ రావు, వరకాల పంతులు, రాయిరాల ప్రకాశం, వరకాల జయరాజు, వరకాల అంజమ్మ, రాయిరాల సౌజన్య తదితరులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మానవాళికి శాంతి, ప్రేమ, క్షమాగుణం అనే సందేశాన్ని అందించిన క్రీస్తు మార్గంలో నడవాలని పాస్టర్ విజయ్ కుమార్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో క్రైస్తవ సోదరీసోదరులు, గ్రామస్థులు పాల్గొని భక్తి నివాళులు అర్పించారు.

# మర్పల్లిలో మిన్నంటిన 'గుడ్ ఫ్రైడే' ప్రార్థనలు

### - చర్చి లో ఘనంగా సిలువ ధ్యాన కూడికలు

### -భారీగా తరలివచ్చిన క్రైస్తవ సోదరులు.. ప్రత్యేక ప్రార్థనలు

మర్పల్లి, ఏప్రిల్ 03(విజన్ ఆంధ్ర):లోక రక్షకుడు ఏసుక్రీస్తు సిలువ మరణాన్ని స్మరించుకుంటూ వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రంలో గుడ్ ఫ్రైడే వేడుకలను శుక్రవారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్థానిక చర్చిల ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రత్యేక ప్రార్థనల్లో క్రైస్తవ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.మర్పల్లి సంఘ కాపరి ప్రణీత్ దైవ సందేశాన్ని వినిపిస్తూ క్రీస్తు త్యాగాన్ని కొనియాడారు.గుడ్ ఫ్రైడే పురస్కరించుకుని భక్తుల తాకిడిని దృష్టిలో ఉంచుకుని చర్చి ముందు భారీ ఎత్తున టెంట్లను ఏర్పాటు చేశారు. ఎండను సైతం లెక్కచేయకుండా భక్తులు ప్రత్యేక ప్రార్థనల్లో నిమగ్నమయ్యారు. క్రీస్తు పలికిన ఏడు శ్రమల మాటలను ధ్యానిస్తూ, లోక కల్యాణం కోసం భక్తులు దేవుని స్తుతించారు.ఉదయం నుండే చర్చి భక్తులతో కిక్కిరిసింది. భక్తుల సౌకర్యార్థం చర్చి కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేయగా, వీధులన్నీ ఆధ్యాత్మిక శోభతో నిండిపోయాయి. భక్తిభావంతో ఈ వేడుకలు విజయవంతంగా ముగిశాయి. ఈ వేడుకల్లో గ్రామ సర్పంచ్ మధుగు రామేశ్వర్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపి తన సందేశాన్ని ఇచ్చారు. ప్రజలు, క్రైస్తవ సోదరులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీల కతీతం గా అభివృద్ధి చేస్తాం. బాకారం ఫారం సర్పంచ్ కనుక మేడల. శ్రీనివాస్ రావు

అచ్చంపేట మార్చి 4 ( విజన్ ఆంధ్ర) : మానసిక ఆరోగ్యం పట్ల అవగాహన పెంచుతూ, వ్యసనాల నుంచి విముక్తి కల్పించే లక్ష్యంతో హైదరాబాద్‌కు చెందిన భరోసా న్యూరో సైకియాట్రీ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీన అచ్చంపేట పట్టణంలో ప్రత్యేక శిబిరం నిర్వహించబడుతోంది. ఈ శిబిరం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందని ఆసుపత్రి చైర్మన్ ఉదయ్ కిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రస్తుత కాలంలో మద్యం, డ్రగ్స్, మొబైల్ వినియోగం, ఆన్‌లైన్ బెట్టింగ్ వంటి వ్యసనాలు యువతతో పాటు పెద్దల్లో కూడా పెరుగుతున్నాయి. అలాగే కోపం, ఆందోళన, నిద్రలేమి, తలనొప్పి, డిప్రెషన్ వంటి మానసిక సమస్యలు రోజురోజుకూ అధికమవుతున్నాయి. ఈ సమస్యలకు నిపుణుల ద్వారా సరైన మార్గదర్శకం మరియు చికిత్స అందించేందుకు ఈ శిబిరం ఉపయోగపడనుంది.

వ్యసనాల నుంచి బయటపడటానికి సహాయపడే రూ.499 విలువైన పుస్తకాన్ని ఉచితంగా అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. "భరోసా మీతో ఉంటే భయం అవసరం లేదు" అనే నినాదంతో ప్రజలకు ఆత్మవిశ్వాసాన్ని నింపే కార్యక్రమంగా ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నారు.



అచ్చంపేట ప్రాంత ప్రజల సౌకర్యార్థం అచ్చంపేట పట్టణంలో గరుడ క్లినిక్, లో కన్సల్టేషన్ ఫీజు కేవలం ?300 మాత్రమే నిర్ణయించారు. ఈ అవకాశాన్ని అచ్చంపేట నియోజకవర్గ పరిసర గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు.

ప్రారంభ దశలోనే సరైన చికిత్స తీసుకుంటే మానసిక సమస్యలను పూర్తిగా అధిగమించవచ్చని నిపుణులు పేర్కొన్నారు. మానసిక ఆరోగ్యం కూడా శారీరక ఆరోగ్యంతో సమానమని, సమస్యలను దాచిపెట్టకుండా ముందుకు వచ్చి చికిత్స పొందాలని వారు పిలుపునిచ్చారు.

# ఆదర్శ ఉపాధ్యాయుడు - పర్యావరణ ప్రేమికుడు....వి. వెంకట్రామ్ నాయక్...



నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి, ఏప్రిల్03(విజన్ ఆంధ్ర); సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుడి పాత్ర వెలకట్ట లేనిది. ఒక ఉపాధ్యాయుడు కేవలం పాఠాలు చెప్పే వ్యక్తి మాత్రమే కాదు,విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే శిల్పి.అటువంటి పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిలో 28 ఏళ్లుగా నిరంతరం శ్రమిస్తూ,అటు విద్యా రంగంలోనూ,ఇటు పర్యావరణ పరిరక్షణలోనూ తనదైన ముద్ర వేసిన అరుదైన వ్యక్తి వి.వెంకట్రామ్ నాయక్.విద్యా సేవలో మూడు దశాబ్దాల ప్రస్థానం

వెంకట్రామ్ నాయక్ గడిచిన 28 ఏళ్లుగా అంకితభావంతో విద్యార్థులకు జ్ఞానబోధ చేస్తున్నారు.ఆయన వద్ద విద్యనభ్యసించిన ఎంతోమంది విద్యార్థులు నేడు డాక్టర్లుగా,ఇంజనీర్లుగా,ఉన్నతాధికారులుగా విధులు నిర్వహిస్తు, భావిభారత పౌరులుగా రాణిస్తున్నారు.ఒక సామాన్య విద్యార్థిని బాధ్యతాయుతమైన పౌరుడిగా తీర్చిదిద్దడంలో ఆయన చూపిన కృషి అసామాన్యం.ఆయన ప్రతిభకు మరియు వృత్తి పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనం. జాతీయ స్థాయిలో 10కి పైగా అవార్డులు..

గ్లోబల్ టీచర్ అవార్డు, మహాత్మ గాంధీ గ్లోబల్ పీస్ అవార్డు, జాతీయ విద్యావేత్త అవార్డు, జాతీయ స్వచ్ విద్యాలయ పురస్కారం మొదలైనవి. రాష్ట్ర స్థాయిలో 30కి పైగా అవార్డులు లభించడం ఒక చారిత్రాత్మక విజయం. పర్యావరణ పరిరక్షణ – ఒక మహాయజ్ఞం కేవలం తరగతి గదికే పరిమితం కాకుండా,సమాజం పట్ల తనకున్న బాధ్యతను చాటుకుంటూ వెంకట్రామ్ నాయక్ పర్యావరణ పరిరక్షణను ఒక ఉద్యమంగా చేపట్టారు."వృక్షో రక్షతి రక్షితః" అనే సూక్తిని నిజం చేస్తూ,ఇప్పటి వరకు పాఠశాల ఆవరణలో మరియు ఇతర ప్రాంతాలలో 15 వేల కంటే ఎక్కువ మొక్కలు నాటడం విశేషం.నేడు మనం ఎదుర్కొంటున్న గ్లోబల్ వార్మింగ్ వంటి సమస్యలకు పరిష్కారం మొక్కలు నాటడమేనని ఆయన స్వయంగా ఆచరించి చూపిస్తున్నారు.విద్యార్థులతో కలిసి మొక్కలు నాటడం ద్వారా వారిలో చిన్నతనం నుండే ప్రకృతి పట్ల ప్రేమను,బాధ్యతను పెంపొందిస్తున్నారు.ఈ ఫోటోలలో కనిపిస్తున్న దృశ్యాలు ఆయన విద్యార్థులకు కేవలం పుస్తక జ్ఞానమే కాకుండా,జీవన వేదాంతాన్ని కూడా నేర్పుతున్నారని స్పష్టం చేస్తున్నాయి.సమాజానికి స్ఫూర్తి

ఒక వ్యక్తి తలచుకుంటే సమాజంలో ఎంతటి మార్పు తీసుకురావచ్చో చెప్పడానికి వెంకట్రామ్ నాయక్ జీవితం ఒక ఉదాహరణ.అటు విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పుతూనే, ఇటు భావి తరాల కోసం పచ్చని ప్రకృతిని అందించేందుకు ఆయన పడుతున్న తపన ప్రశంసనీయం.పూర్వ ఏ.ఎం.ఓ బాలాజీ నాయక్ మాట్లాడుతూ. వృత్తిపట్ల చిత్తశుద్ధి, క్రమశిక్షణ,అంకితభావం కలిగి విధులు నిర్వహిస్తు నాణ్యమైన విద్యను అందించడంలోను,విద్యార్థులను మానసిక వికాసానికి తోడ్పడుతూ అన్ని రంగాలలో చేదుడు వాదుడుగా ఉంటూ,హెల్పింగ్ హ్యాండ్ అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించి పేద అణగారిన విద్యార్థులకు,నిరుపేద కూలీలకు సహాయ సహకారాలు అందిస్తున్న వెంకట్రామ్ సేవలు అభినందనీయం.అవార్డులు ఆయన్ను వెతుక్కుంటూ రావడంలో ఆశ్చర్యం లేదు,ఎందుకంటే ఆయన చేసే సేవ అంతటి గొప్పది.విద్యా మరియు పర్యావరణ రంగాలలో ఆయన చేస్తున్న ఈ నిరంతర కృషి మరెంతో మందికి స్ఫూర్తిదాయకం. వి. వెంకట్రామ్ నాయక్ సేవలు ఇలాగే కొనసాగాలని,ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుందాం.మండల విద్యాధికారి తరి రాములు గారు మాట్లాడుతూ పెద్దవూర మండలం పోతునూరు పాఠశాలలో పదవీ బాధ్యతలు స్వీకరించిన అనాతి కాలంలోనే పాఠశాల అభివృద్ధి లోను విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలోనూ అగ్రగామిగా ఉంటూ,జిల్లా ప్యానల్ ఇన్స్పెక్షన్ టీం లీడర్ గా అనేక పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులు ఉపాధ్యాయులకు సలహా సూచనలు ఇచ్చి పాఠశాల విద్యాశాఖను బలోపేతం చేయుటకు తన వంతుగా కృషి చేస్తున్న వెంకట్రామ్ కి ప్రత్యేక అభినందనలు తెలియజేసుకుంటున్నాను.ఈ సందర్భంగా పి ఆర్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ సుంకరి బిక్షం గౌడ్ మాట్లాడుతూ ఒక గిరిజన మారుమూల ప్రాంతంలో పుట్టి ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి 28 సంవత్సరాల కాలంలో ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థాయిలో నిలిపి పాఠశాలను జాతీయస్థాయిలో అనేక అవార్డులు సొంతం చేసుకోవడం వెంకట్రామ్ ప్రత్యేకత.వెంకట్రాం ఎంతోమంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ఆదర్శం.జిల్లా అధ్యక్షుడు కాలం నారాయణ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల జానారెడ్డి గార్లు, మిత్రులు తిరుపతి నాయక్, సైదులు నాయక్, కృష్ణ కాంత్, పాపిరెడ్డి, వెంకట్ రెడ్డి గార్లు, దేవేందర్, శంకర్, జానారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు అభినందలు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీ పెండ్యాల సంతోష్ రావు, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు బురుగు రామ్మూర్తి,మెహజాబి గారు అంజద్ అంజుమ్ బేబెలత ధర్మారెడ్డి అనిత సైదమ్మ మల్లమ్మ మరియు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్డుపనులకు సర్పంచ్ శంకుస్థాపన

కారేపల్లి,ఏప్రిల్3 (విజన్ ఆంధ్ర) కారేపల్లి మండలపరిధిలోని విశ్వనాథపల్లి గ్రామపంచాయతీ రామలింగాలపల్లి(కారేపల్లి క్రాస్ రోడ్డు) గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న సీ సీ రోడ్డు పనులకు సర్పంచ్ ఇస్తావత్ రాజు శుక్రవారం శంకుస్థాపనచేశారు. ఈ సందర్భంగా రాజు మట్లాడుతూ ప్రభుత్వం ద్వార మంజూరు అవుతున్న సీసీ రోడ్లను పంచాయతీలో ఎక్కడ కూడా గ్రావెల్ రోడ్డు అనేది లేకుండా పూర్తిగా సీసీ రోడ్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యాక్రమంలో ఉపసర్పంచ్ బొమ్మల ధనమ్మ, వార్డుసభ్యులు సిద్దంశెట్టి హారిక,బట్టు రోజా, బొగ్గారపు ముఖర్జీ,సుజాత,స్థానికులు సిద్ధంశెట్టి నాగయ్య,తోటకూరి రాంబాబు,గోవర్ధన్,సూరత్ రెడ్డి కమలాకర్ రెడ్డీ,బట్టు మోహన్,బట్టు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## తోటపల్లి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా వీడ్కోలు,వార్షికోత్సవ వేడుకలు..




హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఏప్రిల్ 3 సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం తోటపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం మరియు పాఠశాల వార్షికోత్సవ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ బంక లక్ష్మీ చందు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు చిన్ననాటి నుండే ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుని దానికి అనుగుణంగా క్రమశిక్షణతో కృషి చేస్తే ఉన్నత స్థానాలు సాధించగలరని తెలిపారు. అలాగే తల్లిదండ్రులు, గురువులు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను ఉద్దేశించి సూచించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక కార్య క్రమాలలో భాగంగా నృత్యాలు ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. ఆటలు, పాటలతో కార్యక్రమం సందడిగా కొనసాగింది. ఐదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు కేక్ కట్ చేసి తినిపించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, పాఠశాల హెచ్ఎం గాంధీ, ఉపాధ్యాయులు గాజుల భాగ్యలక్ష్మి, పోషవేణి రాధిక, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య

### -- పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య

యాదాద్రి ఏప్రిల్ 03 వలిగొండ (విజన్ ఆంధ్ర) తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, తెలంగాణ తొలి అమరుడు కామ్రేడ్ దొడ్డి కొమురయ్య సేవలు మరువలేనివని ప్రజా ప్రతినిధులు కురుమ సంఘం నాయకులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తా వద్ద దొడ్డి కొమురయ్య 99వ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.భూమి కోసం, భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం నాడు సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దొడ్డి కొమురయ్య ముందుండి నడిచారని, నిజాం రజాకార్ల ఆగడాలు, అకృత్యాలకు వ్యతిరేకంగా పోరాడి రజాకార్ల తుపాకీ తూటాలకు నేలకొరిగిన గొప్ప వీరుడు, తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని వారి సేవలను కొనియాడారు. దొడ్డి కొమురయ్య సాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని, ట్యాంక్ బండుపై వారి విగ్రహాన్ని ఏర్పాటు చేసి సుందరీకరణ చేయాలని పేర్కొన్నారు. దొడ్డి కొమురయ్య జయంతిని రాష్ట్ర ప్రభుత్వం నేడు రవీంద్ర భారతిలో అధికారికంగా నిర్వహించడం సంతోషకరమని ఉన్నారు. ఈ



కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు రేగు బీరప్ప ఈతాప రాములు ఈతాప నరసింహ ఎమ్మె మల్లేష్ కంకల కిష్టయ్య బీసీ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి కొత్త రామచంద్రు మలుగ నాగులు కోక్కల శ్రీనివాస్ మోటే సత్యనారాయణ రేగు శ్రీధర్ ఉలిపే పాండు రేగు మల్లికార్జున్ కౌడే కృష్ణ ఎమ్మె లింగస్వామి మల్ల నరేష్ ఈతాప నరేష్ నరేష్ సాయి లోకేష్ తదితరులు పాల్గొన్నారు

## బస్తీ సమస్యల పరిష్కారమే లక్ష్యం 19వ వార్డు కౌన్సిలర్ సిమ్రాన్ కలీం

బెల్లంపల్లి ఏప్రిల్ 3 విజన్ ఆంధ్ర : ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా బెల్లంపల్లి పట్టణంలోని 19వ వార్డు బస్తీ కూరగాయల మార్కెట్‌లో వార్డు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని 19వ వార్డు కౌన్సిలర్ సిమ్రాన్ కలీం ఆధ్వర్యంలో, వార్డు ఆఫీసర్ జీవిక, సమక్షంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా వార్డు ప్రజలు, మహిళా సంఘాల సభ్యులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను వెల్లడి చేశారు. కార్యక్రమంలో భాగంగా వార్డులో నెలకొన్న పలు కీలక సమస్యలపై విస్తృతంగా చర్చ జరిగింది. ముఖ్యంగా కాలువల నిర్మాణం, ఇళ్ల సమస్యలు, పింఛన్ల మంజూరు, తాగునీటి సరఫరా వంటి అంశాలు ప్రధానంగా ప్రస్తావనకు వచ్చాయి. ఈ సందర్భంగా కౌన్సిలర్ సిమ్రాన్ కలీం మాట్లాడుతూ, ప్రజల అభిప్రాయాలను గమనించి, సమస్యల పరిష్కారానికి దశలవారీ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. బస్తీ అభివృద్ధి సాధనలో



ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని ఆమె పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు, ఆర్‌పీ రాజలక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు మీర్జా ఖలీల్, రాజు, సల్మాన్, అనిల్, బాలాజీ, రవి తదితరులు, అలాగే బస్తీ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

# అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి

### - కేశంపేట మండల మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి

### - కొండారెడ్డిపల్లిలో అంగరంగ వైభవంగా శ్రీ శ్రీ శ్రీ వీరనాగమ్మ కళ్యాణ మహోత్సవం

నందిగామ:ఏప్రిల్ 03(విజన్ ఆంధ్ర న్యూస్) : వీరనాగమ్మ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కేశంపేట మండల మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి కొండారెడ్డిపల్లి గ్రామంలోని శ్రీ వీరనాగమ్మ అమ్మవారిని కోరుకున్నారు. షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం శ్రీ శ్రీ శ్రీ వీరనాగమ్మ మాత కళ్యాణ మహోత్సవానికి కేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశాల మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని,అమ్మవారి ఆశీస్సులు మనందరిపై ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో త్రిప్పిశెట్టి సుదర్శన్,డిప్యూటీ సర్పంచ్,వార్డు సభ్యులు,కర్నెకోట వంశ భక్త బృందం సభ్యులు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# బాసర ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

### -సుదర్శన్ రెడ్డి

### -ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది

### - ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

బాసర :ఏప్రిల్ 03:విజన్ ఆంధ్ర : ఆలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈనెల 6వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాసర పర్యటన సందర్భంగా, ఆయన, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ రాష్ట్ర ఉర్దూ ఆకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్ లతో కలిసి బాసరలో ఏర్పాట్లను పరిశీలించారు. ముందుగా బాసరకు చేరుకున్న ప్రభుత్వ సలహాదారు, తదితరులకు కలెక్టర్ అభిలాష అభినవ్ పూల ముక్కలు అందించి స్వాగతం పలికారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి, ముఖ్యమంత్రి ఆలయంలో పూజలు నిర్వహించే ప్రాంతం, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసే ప్రాంతాలు పరిశీలించారు. ఏర్పాట్లపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. అనంతరం ఆలయ అతిథిగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం బాసర ఆలయ అభివృద్ధికి చిత్తశుద్ధితో ఉందని అన్నారు. బాసర తో పాటు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆలయాలు అన్ని అభివృద్ధిపరిస్తుందని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే ఈ నెల అరవ తేదీన ముఖ్యమంత్రి ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారని చెప్పారు. దేశం నలుమూలల నుంచి బాసరకు ఎంతో మంది భక్తులు వస్తారని, ఆ భక్తులకు ఇబ్బందులు కలుగకుండా, దర్శనాలు సౌకర్యవంతంగా పూర్తయ్యేలా తగిన సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి బాసర పర్యటనకు అధికారులంతా సమన్వయంతో పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆలయ ఈవో విజయరామారావు, తహసిల్దార్ పవన్ చంద్ర, నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం...

బోధన్, ఏప్రిల్ 03 (విజన్ ఆంధ్ర): నేడు శనివారం 11 కెవి ఫీడర్ మెయింటెనెన్స్, ట్రీ కట్టింగ్ లో భాగంగా బోధన్ పట్టణంలోని అచన్ పల్లి, వినాయక్ నగర్, ఆటోనగర్, పెగడపల్లి రోడ్డులో గల కాలనీలకు మధ్యాహ్నం 3 గంటల నుండి 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని బోధన్ పట్టణ 1 ఏఈ నాయిని కృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## కిక్ బాక్సింగ్‌లో రాయికల్ విద్యార్థుల సత్తా

### –జిల్లాస్థాయి పోటీల్లో పలు పతకాలు సాధించిన విద్యార్థులు



రాయికల్, ఏప్రిల్ 3,(విజన్ ఆంధ్ర): జగిత్యాలలో వాకో ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి కిక్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ 2026–27లో రాయికల్ విద్యార్థులు సత్తా చాటారు. కోచ్ ప్రభాకర్ శిక్షణలో 23 మంది పాల్గొని పలు పతకాలు సాధించి పట్టణానికి గౌరవం తీసుకువచ్చారు. బొమ్మకంటి ఋగ్వేద్,కడకుంట్ల సాత్విక్,మీసరి పటేల్,చిలువేరి సమన్విత,అశ్వితానంద బంగారు పతకాలు గెలుచుకోగా... బొమ్మకంటి శ్రీయాన్,రాజారపు శివాని,రాజారపు నిత్యశ్రీ,అక్కపెల్లి అన్విత్ రెడ్డి, వేల్పుల ప్రహర్షిత,కనుక విహాన్విక రజత పతకాలు సాధించారు. గంట్యాల హర్షిత్,బూర్గుల శ్రీకృతి, బండపల్లి ధన్యశ్రీ,బండపల్లి మనిరుద్ధ్,తాటిపాముల హార్థికసాయి,స్తంభం పావని, పడకంటి జాహ్నవి తామర పతకాలు అందుకున్నారు.పాల్గొన్న అందరికీ సర్టిఫికెట్లు అందజేశారు.విజేతలను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అభినందించారు

## శ్రీ వీర నాగమ్మ మాత కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న కేశంపేట మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి

కేశంపేట ఏప్రిల్ 3(విజన్ ఆంధ్ర): మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం శ్రీ వీర నాగమ్మ మాత కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కేశంపేట మాజీ జెడ్పిటిసి విశాల శ్రవణ్ రెడ్డి ఈ సందర్భంగా విశాల శ్రావణ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ఆచారాల ప్రకారం పూజలు జరుపుకోవడం ఎంతో సంతోషమని ఆ అమ్మవారి ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని కోరారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న త్రిప్పిశెట్టి సుదర్శన్, డిప్యూటీ సర్పంచ్ వార్డు సభ్యులు వంశ భక్త బృందం సభ్యులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు,



# కొమురయ్య స్ఫూర్తితో కురుమల హక్కులకై పోరాడాలి

### - కురుమ సంఘం మండల అధ్యక్షుడు మిర్యాల శ్రీశైలం

చౌటకూర్ ఏప్రిల్ 03( విజన్ ఆంధ్ర):–తెలంగాణ సాయుధ పోరాట రైతాంగ యోధుడు, తొలి అమరుడు దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో కురుమలు పోరాడాలని కురుమ సంఘం మండల అధ్యక్షుడు మిర్యాల శ్రీశైలం అన్నారు. మండల కేంద్రమైన చౌటకూరులో శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద దొడ్డి కొమురయ్య 99వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పేదల పక్షాన నిజాం సర్కారు కు వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడిన తొలి ఉద్యమకారుడని గుర్తు చేశారు. నిజాం ప్రభుత్వానికి ముచ్చెమటలు పట్టించిన ఘనుడు అని కొనియాడారు. కురుమలు ఆయనను స్ఫూర్తిగా తీసుకుని తమ హక్కుల కోసం ప్రభుత్వంపై ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం మండల ఉపాధ్యక్షుడు మాణిక్యం, చౌటకూరు సర్పంచ్ పార్శల రాంరెడ్డి,



యూత్ అధ్యక్షుడు నర్సింలు, ప్రధాన కార్యదర్శి సురేష్, నాయకులు మొగులయ్య, గోపాల్, మాజీ మండల అధ్యక్షుడు మల్లేశం, సలహాదారులు సత్యనారాయణ, కోశాధికారి రాజు, దమ్మి కృష్ణ కొల్కూరి రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం రైతులకు నష్టపరిహారం అందించాలి

### - బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ కిరణ్ కొమ్రెవార్

తానూర్, ఏప్రిల్ 03(విజన్ ఆంధ్ర): రాష్ట్ర ప్రభుత్వం అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు ఆదుకోవాలని ముథోల్ నియోజకవర్గ బీఆర్ఎస్ సమన్వయ కమిటీ సభ్యుడు డాక్టర్ కిరణ్ కొమ్రెవార్ అన్నారు, శుక్రవారం తానూర్ మండలంలోని మహలింగి, బామ్ని గ్రామాల్లో గ్రామ బాట–రైతు పోరుబాట చేపట్టారు, ఈ సందర్భంగా ఆయన వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించి రైతులకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని సమాచారం లేకుండా గ్రామసభలు నిర్వహిస్తూ కాలయాపన చేస్తోందని విమర్శించారు, హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని ఆయన ఆరోపించారు, రైతులు కష్టపడి పండించిన పంటలు చేతికి వచ్చే సమయంలోనే అకాల వర్షానికి దెబ్బతిన్నాయన్నారు, క్షేత్ర స్థాయిలో



నష్టపోయిన మొక్కజొన్న, జొన్న, వరి, మామిడి పంటలకు సంబంధించి అధికారులు ఆయా మండలాల్లో సర్వే చేసి నివేదిక ప్రభుత్వానికి పంపి నష్టపరిహారం అందే విధంగా చూడాలన్నారు, రైతుల పక్షాన తాము పోరాడుతామని వెల్లడించారు, ఆయన వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

# భక్తి ఉత్సాహంలో హనుమాన్ జయంతి శోభాయాత్ర

బెల్లంపల్లి, ఏప్రిల్ 4 విజన్ ఆంధ్ర: హనుమాన్ జయంతి సందర్భంగా బెల్లంపల్లి పట్టణంలో గురువారం రాత్రి భక్తి ఉత్సాహాల మధ్య ఘనంగా శోభాయాత్ర రాజస్థానీ సమాజానికి చెందిన హనుమాన్ జన్మోత్సవ్ ఉత్సవ్ మండలి ఆధ్వర్యంలో
లక్ష్మీ నారాయణ హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు, హారతుల అనంతరం హనుమాన్ ప్రతిమతో శోభాయాత్ర ప్రారంభమైంది. మహిళలు, యువత, చిన్నారులు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని భజనలు, నినాదాలతో పట్టణాన్ని మార్మోగించారు. విశ్వ హిందూ పరిషత్ సభ్యులు కూడా పాల్గొని కార్యక్రమానికి మరింత ఉత్సాహం తీసుకొచ్చారు.
హనుమాన్ ఆలయం నుంచి ప్రారంభమైన ఈ శోభాయాత్ర కృష్ణ మందిర్, నెల్కో లైన్, డబ్బు సెట్ లైన్, పోస్ట్ ఆఫీస్ లైన్, మెయిన్ బజార్ మార్గాల గుండా సాగి తిరిగి ఆలయానికి చేరుకుంది. మార్గమధ్యంలో భక్తులకు కుల్ఫీ, తండై, శీతల పానీయాలు, త్రాగునీరు అందిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కిషన్ మారు, అధ్యక్షుడు బాల ప్రసాద్ సోనీ, సెక్రటరీ



ఓం ప్రకాష్ మారు, ఉత్సవ సమితి నిర్వాహకులు మంగీలాల్ జవర్, రామానుజ్ సోనీ, రాజేంద్ర ప్రసాద్ సోమాని, అజయ్ సారడా, అజయ్ లాహోటి తదితరులు పాల్గొన్నారు. నగర ప్రముఖులు రాంగోపాల్ లోయా, హరికిషన్ లాహోటీ, నత్మల్ చాండక్, రాధేశ్యామ్ కార్వా, సంతోష్ అగర్వాల్, ఆనంద్ లోయా, కమల్ సోమాని, ఓంకార్ పండిత్, విజయ్ శర్మ తదితరులు హాజరై ఉత్సవాన్ని విజయవంతం చేశారు.

# మహిళా సాధికారతకు వేదికగా వాసవి క్లబ్ కార్యక్రమం

### *- మహిళ దినోత్సవం సందర్భంగా ప్రముఖుల సందేశాలు*

కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), 03 ఏప్రిల్ 2026: కల్వకుర్తి పట్టణంలోని వాసవి క్లబ్ ఖజ+శ్రీ ఆధ్వర్యంలో మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపల్ చైర్‌పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శానవాజ్ ఖాన్, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సెక్రటరీ జూలూరి రమేష్ బాబు, కల్మిచర్ల రమేష్ తదితరులు హాజరై మహిళల పాత్ర, వారి సాధికారతపై ప్రాధాన్యతను వివరించారు. మహిళలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర



పోషిస్తున్నారని, వారికి ప్రోత్సాహం అందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో మహిళలను సన్మానించి, అభినందనలు తెలియజేశారు.

## క్రీస్తు చూపిన సేవా మార్గం స్ఫూర్తితో ప్రజా సేవలో ముందుకెళ్తున్నాం..!

### - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్



మిర్యాలగూడ, ఏప్రిల్ 03,( విజన్ ఆంధ్ర ): ఏసుక్రీస్తు చూపిన కరుణ సేవాస్ఫూర్తితో ప్రజాసేవలో ముందుకెళ్తున్నామని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. గుడ్ ఫ్రైడే పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం తక్కెళ్ళపాడు గ్రామంలోని చర్చిలో డిసిసి అధ్యక్షుడు పున్నా కైలాష్ నేత, క్రైస్తవులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ మానవాళికి శాంతి, సహనం, దయ, కరుణలను బోధిస్తూ తన ప్రాణాలను అర్పించిన గొప్ప దేవుడు యేసుక్రీస్తు అని అన్నారు. అదే స్ఫూర్తితో సామాజిక సేవకుడిగా ఉన్న తాను ప్రజాసేవకుడిగా మారానని, కుల మత విభేదాలు లేకుండా ప్రతి పేదవాడి అభ్యున్నతి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. క్రైస్తవుల అభివృద్ధి కోసం ప్రాధాన్యత క్రమంలో అన్ని పనులు పూర్తి చేస్తానన్నారు. ఈ సందర్భంగా పాస్టర్ జయరాజు ఎమ్మెల్యే బిఎల్ఆర్, డిసిసి అధ్యక్షుడు కైలాష్, సీనియర్ నాయకులు గుండు నరేందర్ గౌడ్, కాకునూరి బసవయ్య గౌడ్, సర్పంచ్ చిటికెల సుజాత జానయ్య, ఉప సర్పంచ్ మురళి లకు ఫోటో జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కట్ట వెంకన్న, అంజయ్య, సోమయ్య,మర్రి మధు తదితరులు పాల్గొన్నారు.

## ఏస్సీ కమిషన్ చైర్మన్ను కలిసిన రాంపూర్ ప్రకాష్

జహీరాబాద్ ఏప్రిల్ 03 (విజన్ఆంధ్ర) : ఝరాసంగం మండలం కుప్పానగర్ గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు రాంపూర్ ప్రకాష్, హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలోని ఎస్సీ వర్గాలకు సంబంధించిన సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. గ్రామంలో ఎదురవుతున్న సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లిన రాంపూర్ ప్రకాష్, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అందుకు స్పందించిన చైర్మన్ బక్కి వెంకటయ్య, సమస్యలను పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు.

### బొమ్మ బాలయ్య కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర ట్రేడ్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి

మల్హర్, ఏప్రిల్ 02 విజన్ ఆంధ్ర : మండలంలోని వల్లెంకుంట గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొమ్మ బాపు రెడ్డి, బొమ్మ రమేష్ రెడ్డి తండ్రి బొమ్మ బాలయ్య ఇటివల మృతి చెందగ గురువారం రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి మృతుని కుటుంబాన్ని పరామర్శించి బాలయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి వెంట ఎడ్లపల్లి సర్పంచ్ జంగిడి శ్రీనివాస్, నాయకులు సమ్మి రెడ్డి, సాయి తదితరులు ఉన్నారు.

## హుమ్నపూర్ గ్రామంలో బోర్ మోటార్ ఏర్పాటు ఆలస్యం

### -- గ్రామస్తుల ఆవేదన



జహీరాబాద్ ఏప్రిల్ 03 (విజన్ ఆంధ్ర) : న్యాల్కల్ మండలం హుమ్నపూర్ గ్రామంలో ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ ఆధ్వర్యంలో త్రవ్వించిన బోర్‌వెల్‌కు సంబంధించి మోటార్ ఏర్పాటు చేయడంలో తీవ్ర ఆలస్యం జరుగుతుండటంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బోర్ త్రవ్వించి ఇప్పటికే తొమ్మిది నెలలు గడిచినా ఇప్పటికీ మోటార్ ఏర్పాటు చేయకపోవడంతో నీటి సమస్య అలాగే కొనసాగుతోంది. గ్రామస్తుల వివరాల ప్రకారం, ఈ విషయమై సంబంధిత ఏఈ (ఏఈ) మరియు కాంట్రాక్టర్‌ను పలుమార్లు సంప్రదించినప్పటికీ ఎటువంటి స్పందన లభించలేదని తెలిపారు. అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్య ధోరణి కారణంగా గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా వేసవి కాలం ప్రారంభమైన ఈ సమయంలో తాగునీటి కొరత మరింత తీవ్రమవుతుండటంతో వెంటనే మోటార్ ఏర్పాటు చేసి బోర్‌ను వినియోగంలోకి తీసుకురావాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని కోరుతున్నారు.

## తాడిచెర్ల వెంకటేశ్వర స్వామి ఆలయ నూతన కమిటీ ఎన్నిక

### చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన దన్నపునేని అశోక్ రావు

మల్హర్, ఏప్రిల్ 03 విజన్ ఆంధ్ర : మండల కేంద్రమైన తాడిచెర్ల లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నూతన కమిటీ ఎన్నిక శుక్రవారం ఆలయ ఆవరణలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన ఆలయ కమిటీ చైర్మన్ గా దనపునేని అశోక్ రావు, గౌరవ అధ్యక్షులు గా సర్పంచ్ బండి స్వామి, వైస్ చైర్మన్లు గా కామ బాపు, బొబ్బిలి నరేష్, ప్రధాన కార్యదర్శులు గా తిర్రి అశోక్, రావుల ఆంజనేయులు, కోశాధికారిగా రేపాల హరీష్, ప్రచార కార్యదర్శులు గా బూడిద రాజసమ్మయ్య, చొప్పరి రాజేందర్, కార్యవర్గ సభ్యులుగా దేవర్నేని రాజేశ్వరరావు, కేసారపు చంద్రయ్య, ఒల్లాల నాగరాజు, రావుల మొగిలి, పైడాకుల మొండయ్య, రాగం ఐలయ్య, మాచర్ల మల్లేష్, అర్ని ఉదయ్, ముడితనపెల్లి ప్రభాకర్,



పెద్ది మధూకర్, గుమ్మడి రవి, నారమల్ల నవీన్, మేనం రాకేష్, రావుల సమ్మయ్య, తాండ్ర మల్లేష్, బండి రణదీర్, సింగనవేణి గంగయ్య, రేపాల శంకర్, రేపాల శంకర్, ఓజాల రాజబాపు, తమ్మిశెట్టి ప్రభాకర్ ఎన్నికయ్యారు.

## వెంకటాపూర్‌లో పేకాటపై దాడి

### - ఐదుగురు అరెస్ట్

### - కోహిర్ ఎస్ఐ నరేష్



జహీరాబాద్ ఏప్రిల్ 03 (విజన్ఆంధ్ర): సంగారెడ్డి జిల్లాలోని కోహిర్ మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న వారిపై పోలీసులు దాడి నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం నమ్మదగిన సమాచారం మేరకు, సాయంత్రం 5 గంటల సమయంలో గ్రామ శివారులోని ఒక చింతచెట్టు కింద పేకాట ఆడుతున్నట్లు తెలుసుకున్న ఎస్ఐ నరేష్ తన సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకుని ఆకస్మికంగా దాడి చేపట్టారు. ఈ దాడిలో ఐదుగురు వ్యక్తులు పేకాట ఆడుతూ పట్టుబడగా, వారి వద్ద నుండి రూ. 3,250 నగదు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిపై కేసు నమోదు చేసి, వారిని కోర్టు ముందు హాజరు పరచనున్నట్లు పోలీసులు తెలిపారు.

## భారీ ప్రమాదం జరిగి ప్రాణాలు పోతే గాని స్పందించరా

### ఐజ పెద్దవాగు బ్రిడ్జి కి మోక్షం ఎన్నడో..

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.రామచంద్రారెడ్డి

అలంపూర్ ఏప్రిల్ 3 (విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీ కేంద్రంలోని రాష్ట్ర బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.రామచంద్రారెడ్డి,పట్టణం బీజేపీ అధ్యక్షులు తెలుగు నర్సింహా ఆధ్వర్యంలో మునిసిపల్ పరిధిలో ఉన్న రాయచూరు -కర్నూలు రోడ్డు ఐజ పెద్దవాగు బ్రిడ్జి ని పరిశీలించారు.

ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ

ఈ బ్రిడ్జి కూలడానికి సిద్ధం గా ఉన్న పాలకులు అధికారులు పట్టించుకోకుండా ప్రజల ప్రాణాల తో చెలగాటం ఆడుతున్నారు. గతంలో బీజేపీ కార్యకర్తలు పలు మార్లు ఆందోళన కార్యక్రమాలు చేపట్టారని, ఈ మధ్యనే కేసులు కూడా అయ్యావని అన్నారు. ఈ బ్రిడ్జి పై నిత్యం వేలది భారీ వాహనాలు వెళుతుంటాయి అని, ఆంధ్రప్రదేశ్,తెలంగాణ, కర్ణాటక రాష్ట్రలకు అనుసంధానంగా ఈ బ్రిడ్జి ఉన్నది. రోజు భారీ సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగుతుంటాయి అని అన్నారు.గత వర్షా కాలాలో పలు సందర్భాలలో బ్రిడ్జి పై నీళ్లు రావడం వలన రాకపోకలు బందు కావడం జరిగింది. ఎప్పుడు ఏదయినా భారీ వాహనం



గనుక కూలి ప్రాణాలు పోతే బాధ్యత ఎవరిది అని, కనీసం ఈ వేసవిలోనైనా పూర్తి చేయాలని లేని పక్షం ప్రజా పోరాటం తప్పదు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమం బీజేపీ నాయకులు కంపాటి భగత్ రెడ్డి, లక్ష్మణ్ గౌడ్, రాజశేఖర్, ఖుషి, భీమన్న, శ్రీకాంత్, రవిసాగర్ తదితరులు పాల్గోన్నారు.

# తానూర్ మండలంలో పోలీసుల 'గంజా గస్తీ' - ముమ్మర తనిఖీలు



తానూర్,ఎప్రిల్ 03(విజన్ ఆంధ్ర): నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జానకి షర్మిల ఆదేశాలతో తానూర్ మండలంలో ఎస్.హెచ్.ఓ షేక్ జుబేర్ ఆధ్వర్యంలో శుక్రవారం పోలీసులు 'గంజా గస్తీ' నిర్వహించారు, పాన్ షాపులు, కిరాణా దుకాణాల్లో ముమ్మరంగా తనీఖీలు చేపట్టారు,ఈ సందర్భంగా ఎస్.హెచ్.ఓ షేక్ జుబేర్ మాట్లాడుతూ, గంజాయి విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు, మాదక ద్రవ్యాల సమాచారాన్ని వెంటనే పోలీసులకు అందించాలని ప్రజలను కోరారు.

# విట్టోలి లో గుడ్ ఫ్రైడే వేడుకలు



ముధోల్:ఏప్రిల్03:విజన్ ఆంధ్ర ముధోల్ మండలంలోని విట్టోలి లో గుడ్ ఫ్రైడే వేడుకలు అత్యం త భక్తిశ్రద్ధలతో శుక్రవారం ఘనంగా జరిగాయి. ముందుగా చర్చిలో పాస్టర్ పొట్టోల్ల రాములచే ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక రక్షకుడైన యేసు క్రీస్తు మానవాళి పాప విముక్తి కోసం సిలువపై ప్రాణత్యాగం చేసిన రోజుగా స్మరిస్తూ క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. గుడ్ ఫ్రైడే వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లోని చర్చిల వద్ద భక్తులతో కిటకిటలాడాయి. ఈ సందర్భంగా పాస్టర్లు క్రీస్తు త్యాగ నిరతిని, ఆయన బోధించిన ప్రేమ, కరుణ సందేశాలను వివరించారు.

# మిస్సింగ్ మొబైల్ అందజేసిన ఎస్సై శేఖర్

అలంపూర్ ఏప్రిల్ 3 (విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా ఉండవెల్లి మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ నందు ఎస్సై శేఖర్ శుక్రవారం పుల్లూరు గ్రామానికి చెందిన మురారి రెడ్డికి తను పోగొట్టుకున్న మిస్సింగ్ మొబైల్ ను ఉండవెల్లి ఎస్సై శేఖర్, సైబర్ వారియర్ రవి అందజేశారు.



# ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

## మాధారం గ్రామంలో యువత ఆధ్వర్యంలో కార్యక్రమం

కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), 03 ఏప్రిల్ 2026: ఊరుకొండ మండలంలోని మాధారం గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ గారి 346వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళుల కార్యక్రమం నిర్వహించారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వారి చిత్రపటానికి పుష్పమాలలు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.

ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ దేశభక్తి, పరాక్రమం, ప్రజల పరిరక్షణలో ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో విగ్రహ ప్రతిష్ఠ కమిటీ అధ్యక్షుడు శ్రీను, ఉపాధ్యక్షుడు



మహేష్, సభ్యులు దివాకర్ గౌడ్, శివ, రాజేందర్, లక్ష్మణ్, కిశోర్, భాస్కర్, నరేష్, శంకర్ తదితరులు పాల్గొని శివాజీ మహారాజ్ చిత్రపటానికి నివాళులు అర్పించారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తా-కలెక్టర్ రాజర్షి షా

### – వినతి పత్రాన్ని అందజేసిన టీ.ఎస్.జె యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల్ అనిల్ కుమార్ జిల్లా నాయకులు

### - అదిలాబాద్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

అదిలాబాద్ జిల్లా : తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీ.ఎస్.జె.యు) జిల్లా నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ సమావేశ కార్యాలయంలో కలెక్టర్ రాజర్షి షా నీ మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్నీ అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నూతనంగా ఎన్నుకొబడిన జిల్లా అధ్యక్షుడు రాగం సుభాష్ ,ప్రధాన కార్యదర్శి మేడపట్ల సాయన్న, ఉపాధ్యక్షులు పసుపుల స్వామి లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు జర్నలిస్టు లు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఇందులో ప్రధానంగా అర్హులైన జర్నలిస్టుల అందరికీ అక్రిడేషన్ కార్డులను మంజూరు చేయడం తోపాటు హెల్త్ కార్డులు అన్ని ప్రైవేటు ఆసుపత్రులలో చెల్లుబాటు అయ్యేవిధంగా చూడాలని, అర్హులైన జర్నలిస్టుల అందరికీ ఇల్లు,ఇంటి స్థలాలు ఇవ్వవలసిందిగా కోరారు.దీనిలో భాగంగా జర్నలిస్టులపై దాడులు జరుగుతున్న సందర్భంలో అటాక్స్ కమిటీని జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసి రక్షణ కల్పించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.దీనిపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతామని



వీటిని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తాను అని బరోసా ఇచ్చారు. యూనియన్ కోశాధికారి అమృత్, ఓకే ప్రచార కార్యదర్శి మిలింద్, యూనియన్ గౌరవ అధ్యక్షులు నరేష్ కదం, సహాయ కార్యదర్శి ఆర్క సంతోష్ తో పాటు మిగతా సభ్యులు దీపక్ ఎమ్ముర్లవార్, అనిల్ పవర్, అడ్డిగం మోహన్, శంకర్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా శ్రీ ఆదర్శ పాఠశాల వార్షికోత్సవం

### - యూకేజీ విద్యార్థులకు పట్టా ప్రధానం

కోహెడ విజన్ ఆంధ్ర ఏప్రిల్ 3: కోహెడ మండల కేంద్రంలోని శ్రీ ఆదర్శ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సర్పంచి బండెల సుజాత ముఖ్య అతిథిగా హాజరై ప్రిన్సిపల్ అశోద శైలజ, కరస్పాండెంట్ అశోద అంజయ్య,వార్డు సభ్యులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఇందులో భాగంగా పాఠశాల విద్యార్థులు తమ నృత్యాలు,ఆటపాటలతో అలరించారు.ముఖ్యంగా చిన్నారుల డ్యాన్సులు ప్రతి ఒక్కరిని ఆకర్షించాయి.అనంతరం సర్పంచి పాఠశాల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయని తెలిపారు.చదువుతోపాటు ఆటపాటలు ఉండాలని కొనియాడారు.

యూకేజీ విద్యార్థులకు పట్టా ప్రధానోత్సవం:

యూకేజీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు పట్టా ( కాన్వికేషన్ )



ప్రధానోత్సవం చేశారు. ప్రతి ఒక్క విద్యార్థి తల్లిదండ్రులతో వచ్చి సర్టిఫికెట్ ను అతిథుల నుంచి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## పెనయేలు సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు



మునగాల జ్యోతిన్యూస్ : మండలంలోని క్రైస్తవ సోదరులు భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పెనయేలు సంస్థ వ్యవస్థాపకులు బిషప్ డాక్టర్ జె సుదర్శనం ఆదేశాల మేరకు మండలంలోని బరాఖాత్ గూడెం, మాధవరం, రేపాల, సీతానగరం, తిమ్మారెడ్డి గూడెం, తాడ్వాయి గ్రామాల్లో ఉదయం నుంచే చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు, ఆరాధనలు నిర్వహించి యేసు క్రీస్తు త్యాగాన్ని స్మరించుకున్నారు. పాస్టర్లు బైబిల్ సందేశాలను వివరించి, ప్రేమ, శాంతి, క్షమ అనే విలువలను ఆచరించాలని సందేశం ఇచ్చారు.

విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రార్థనలు చేస్తూ, యేసు క్రీస్తు సిలువ వేయబడిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ ఉపవాస దీక్షలు కూడా ఆచరించారు. శిలువ మార్గం (వియా డోలోరోసా) కార్యక్రమాలు నిర్వహించి భక్తి వాతావరణాన్ని సృష్టించారు.

శాంతి, సోదరభావం, సేవా భావంతో జీవించాలని పాస్టర్లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ వేడుకలను ప్రశాంతంగా ముగించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు బిషప్ జె.జె. సామ్యూల్ సన్, రాజేష్, జెక్కి సామ్యూల్, లూకా, సంఘమత పెద్దలు, రాజు కరుణ, సువార్తమ్మ, అబ్రహం, మరియమ్మ, తబిత, పలువురు విశ్వాసులు పాల్గొన్నారు.

## సురక్షిత ప్రసవానికి ప్రభుత్వ ఆసుపత్రులే ఉత్తమం

### - రేపాల పిహెచ్సి డాక్టర్ వినయ్ కుమార్

**మునగాల :**

గర్భిణీ స్త్రీలు సురక్షిత ప్రసవం కోసం తప్పనిసరిగా ప్రభుత్వ ఆసుపత్రులను వినియోగించుకోవాలని రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్సి) వైద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్ సూచించారు. గురువారం రాత్రి మండల పరిధిలోని జగన్నాథ పురం గ్రామానికి చెందిన వెంపటి వీరబాబు కుమార్తె లక్ష్మి భవాని కి పురిటి నొప్పులు రావడంతో గ్రామ ఏఎన్ఎం నర్సమ్మ ను సంప్రదించగా పిహెచ్సి డాక్టర్ వినయ్ కుమార్ కు విషయాన్ని తెలపడంతో సిబ్బందితో డెలివరీ ఏర్పాటు చేసి సురక్షితంగా ప్రసవం నిర్వహించి, తల్లి-శిశువును క్షేమంగా బయటకు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ వినయ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు చేయించుకోవడం ద్వారా తల్లి, శిశువు ఆరోగ్యం పరిరక్షించబడుతుందని, ప్రైవేటు ఆసుపత్రులకు పోయి డబ్బులు వృధా చేసుకోవద్దని గ్రామీణ ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి పల్లెదవఖానా డాక్టర్ వైష్ణవి, నర్సింగ్ ఆఫీసర్ సునీత, ఏఎన్ఎంలు నాగమణి, పద్మ, నరసమ్మ, ఆశా కార్యకర్త భాగ్యలక్ష్మి, పిహెచ్సి సిబ్బంది పాల్గొన్నారు. రేపాల పిహెచ్సి వైద్య సిబ్బంది తమ సేవలను నిబద్ధతతో అందిస్తూ ప్రజల విశ్వాసాన్ని పొందుతున్నారు



## ఘనంగా ఉద్యమ యోధుడు బి. కిషోర్ చారి జన్మదినం వేడుకలు

### ప్రజా సేవలో అహర్నిశలు కృషి చేస్తున్న బిఆర్ఎస్ నేతకు నాయకులు, కార్యకర్తల శుభాకాంక్షలు -- ఎమ్మెల్యే కేపీ వివేకానంద చేతుల మీదుగా సత్కరించారు

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 3 (విజన్ ఆంధ్ర): తెలంగాణ ఉద్యమ స్ఫూర్తికి ప్రతీకగా నిలిచిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు బి. కిషోర్ చారి జన్మదిన వేడుకలు నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. ఉద్యమ కాలంలో ఆయన ప్రదర్శించిన ధైర్యసాహసాలు, దృఢ నాయకత్వం, నిస్వార్థ సేవా తత్వం అనేకమందికి ఆదర్శంగా నిలిచినట్లు నాయకులు కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రస్తుతం కూడా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి పోరాడుతూ ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటున్నారని పలువురు అభిప్రాయపడ్డారు. ఆయనకు ఆయురారోగ్యాలతో కూడిన దీర్ఘాయువు, మరింత విజయాలు కలగాలని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానందను బి. కిషోర్ చారి మర్యాదపూర్వకంగా కలిసి, ఆయన చేతుల మీదుగా శాలువాతో సత్కారం పొందారు. అనంతరం ఎమ్మెల్సీ శ్రీ శంభీపూర్ రాజును కలిసి వారి చేతుల మీదుగా కూడా సత్కారం అందుకున్నారు. అలాగే సూర్యనగర్ నివాసి శ్రీ నాగేశ్వరరావుకు ముఖ్యమంత్రి సహాయనిధి (జవీ=ఖీ) కింద మంజూరైన ఎల్ఓసి (రాజ)



లేఖను డివిజన్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో 131 డివిజన్ అధ్యక్షుడు దేవరకొండ శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ సత్తిరెడ్డి, సీనియర్ నాయకుడు సోమేష్ యాదవ్ తదితరులు, కాలనీవాసులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కిషోర్ చారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి బి. కిషోర్ చారి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## పబ్లిక్ క్లబ్, బార్ అసోసియేషన్ నేతలకు ఘన సన్మానం

కోదాడ, ఏప్రిల్ 03 (విజన్ ఆంధ్ర):: కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్ లో మిత్రమండలి ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ సభ్యులను ఘనంగా సత్కరించారు. పబ్లిక్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైన కత్రం సీతారాంరెడ్డి, పోటు రంగారావు, అలాగే కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, రామిశెట్టి రామకృష్ణలను మిత్రమండలి సభ్యులు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మిత్రమండలి అధ్యక్షులు మేకల వెంకట్రావు మాట్లాడుతూ పబ్లిక్ క్లబ్ సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండాలని, బార్ అసోసియేషన్ ఎన్నికైన నూతన పాలక వర్గం న్యాయవాదుల సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పైడిమర్రి సత్యబాబు, కౌన్సిలర్ యలగందల నర్సయ్య, పులగండ్ల శ్రీనివాసరావు, తీగల కరుణాకర్, కందిబండ సత్యం, పందిరి సత్యనారాయణ, భాగం వెంకట నారాయణ, మందడి రంగారెడ్డి, పసుపులేటి నాగేశ్వరరావు, నెల్లూరి వెంకటేశ్వరరావు, ఓరుగంటి రవి, మిక్కిలినేని రామారావు, ముత్తినేని సైదయ్య, తాళ్లూరి నరసింహారావు,



వీరారెడ్డి లింగారెడ్డి, పాశంనాగిరెడ్డి, సూరగాని యల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీధర్ గౌడ్ కుమారుని వివాహానికి హాజరైన ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి

మల్యాల, మార్చి 04 (విజన్ ఆంధ్ర): ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు అంజన్న ఆలయ పూర్తి స్థాయి అదనపు బాధ్యతలను (ఎఫ్ఏసీ ఈవో) రమాదేవి బుధవారం అధికారికంగా స్వీకరించారు. గత మూడు రోజుల క్రితమే ప్రభుత్వం ఆమెను వేములవాడ నుంచి కొండగట్టు ఈవోగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయగా, నేడు ఆమె ఆలయానికి చేరుకొని బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఈవో రమాదేవి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యార్థం పలు కీలక సూచనలు చేశారు:

ఆలయానికి వచ్చే సామాన్య భక్తులకు, వీఐపీ భక్తులకు మధ్య ఎలాంటి వ్యత్యాసం చూపకుండా అందరికీ సమాన గౌరవం ఇచ్చి స్వామివారి దర్శనం కల్పించాలని అర్చకులను, అధికారులను ఆదేశించారు.

విధుల్లో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

డిజిటల్ సేవలు: భక్తుల సౌకర్యం కోసం త్వరలోనే ఆలయ ఆన్లైన్ సేవలను అందుబాటులోకి తీసుకువస్తామని, భక్తులు సమర్పించే బంగారం, వెండి కానుకలకు తప్పనిసరిగా రసీదులు అందజేయాలని స్పష్టం చేశారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఈవో ఆలయ పరిసరాలను పరిశీలించి, భక్తులతో నేరుగా మాట్లాడి అక్కడ ఉన్న



సమస్యలను, వసతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో హరిహరనాథ్, ఆలయ అధికారులు, అర్చకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రావులపల్లిలో దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ



తుంగతుర్తి ఏప్రిల్ 3 ( విజన్ ఆంధ్ర ) భూమికోసం, భుక్తి కోసం, తెలంగాణ విముక్తి కోసం పోరాడిన తెలంగాణ భగత్ సింగ్‌గా పేరుగాంచిన వీరుడు దొడ్డి కొమురయ్య యాదవ్ జయంతి వేడుకలను రావులపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, గొల్ల కురుమ ముద్దుబిడ్డ అయిన కొమురయ్య యాదవ్ త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమాన్ని భారత యాదవ సమితి జిల్లా అధ్యక్షులు నన్నెబోయిన సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా కొమురయ్య యాదవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన జీవితం, పోరాట పంథా గురించి నాయకులు ప్రసంగిస్తూ యువతకు ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పరిషత్ సభ్యుడు బాబు , భాస్కర్ రావు , ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు నన్నెబోయిన సోమన్న , చంటి అవిలయ్య యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.

## చిన్నారుల ఆరోగ్యం ప్రధాన లక్ష్యం...

### సర్పంచ్ లావణ్య శ్రీనివాస్...



విజన్ ఆంధ్ర (శంకరపట్నం ఏప్రిల్ 3) చిన్నారుల ఆరోగ్యమే ప్రధాన లక్ష్యమని గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో తాగునీటి శుద్ధికరణ యంత్రాన్ని ప్రారంభించినట్లు గ్రామ సర్పంచ్ చింతల లావణ్య శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ లావణ్య శ్రీనివాస్ మాట్లాడారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలం చింతల పల్లె గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు మంచినీటిని అందించేందుకు శుద్ధికరణ యంత్రాన్ని బిగించి ప్రారంభించినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రణధీర్ రెడ్డి, అంగన్వాడీ టీచర్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# పిప్పిరి సభకు పకడ్బందీ ఏర్పాట్లు

### ఈనెల 6న సీఎం రేవంత్ రెడ్డి పర్యటన

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 3, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా బజార్‌హత్నూర్ మండలం పిప్రి గ్రామంలో ఈనెల 6న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు.

శుక్రవారం మంత్రి వివేక్ వెంకటస్వామి, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, స్థానిక శాసనసభ్యుడు అనిల్ జాదవ్, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, జిల్లా కలెక్టర్ రాజర్షి షా తదితరులతో కలిసి సభా ప్రాంగణాన్ని పరిశీలించారు.

అనంతరం నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి జూపల్లి మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి ఈనెల 6న ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించనున్నారని తెలిపారు. బోథ్ నియోజకవర్గంలో సుమారు రూ.1200 కోట్ల వ్యయంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల కోసం ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు శంకుస్థాపన చేయనున్నారని పేర్కొన్నారు. ఈ విద్యాసంస్థలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు.

అలాగే బాసర సరస్వతి దేవాలయ అభివృద్ధికి రూ.300 కోట్లు, 2027 గోదావరి పుష్కరాల కోసం రూ.500 కోట్లతో కుంభమేళా తరహాలో ఏర్పాట్లు చేయనున్నట్లు వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా రూ.600 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు జరగనున్నాయని తెలిపారు. సభకు ప్రజలు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

పిప్పిరి సభను విజయవంతం చేయాలి

మంత్రి వివేక్ వెంకటస్వామి

ముఖ్యమంత్రి పర్యటన దృష్ట్యా ఎక్కడా లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు, పార్టీ శ్రేణులకు సూచించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి ఈ సభ మైలురాయిగా నిలుస్తుందని తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణ, బందోబస్తు, తాగునీరు వంటి సౌకర్యాలను సమకూర్చాలని ఆదేశించారు.

ఉమ్మడి ఆదిలాబాద్ అభివృద్ధిపై సీఎం దృష్టి

ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. సాగునీటి, విద్యా రంగాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ సుమారు రూ.600 కోట్ల పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు వెల్లడించారు. పిప్రి సభలో కీలక ప్రకటనలు వెలువడే అవకాశం ఉందని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటన రైతులకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు. పిప్పిరి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ మంజూరు అయితే ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని తెలిపారు. అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి పనిచేయాల్సిందిగా కోరారు.

ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయడానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈనెల 6న మధ్యాహ్నం 2:00 గంటలకు హెలిప్యాడ్ వద్ద ముఖ్యమంత్రి చేరుకుని, అనంతరం సభా ప్రాంగణంలో అభివృద్ధి పనుల శిలాఫలకాలను ఆవిష్కరిస్తారని తెలిపారు. సభలో ప్రసంగంతో పాటు లబ్ధిదారులకు ఆస్తుల పంపిణీ జరుగుతుందని పేర్కొన్నారు.

మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ చెక్కులు, సీఎం కప్ అవార్డుల ప్రదానం, గ్రామ పంచాయతీలకు ఐఎస్ఓ సర్టిఫికేషన్ల అందజేయనున్నట్లు వివరించారు. ఎండ తీవ్రత దృష్ట్యా తాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు, పారిశుధ్య ఏర్పాట్లు చేయాలని సూచించారు. పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. సభలో ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐటీడీఏ పీవో యువరాజ్ మర్మాట్, అధికారులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష , ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రులను సన్మానించిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి

బజార్ హత్నూర్,ఏప్రిల్ 3, (విజన్ ఆంధ్ర) ఈ నెల 6 న ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలం పిప్పిరి గ్రామానికి సీఎం రేవంత్ రెడ్డి వస్తున్న నేపథ్యంలో శుక్ర వారం జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణా రావు , మంత్రి వివేక్ వెంకటస్వామి మరియు మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు నేడు విచ్చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి . అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రులు, జిల్లా అధికారులు, డిసిసి అధ్యక్షులు నరేష్ జాదవ్ , కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొనడం జరిగింది.



# ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి

సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 3 విజన్ ఆంధ్ర : సంస్థాన్ నారాయణపురం మండలం లోని దొడ్డి కొమురయ్య విగ్రహం వద్ద బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నర్సింహా కురుమ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య కురుమ 99 వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, బీసీ సంఘం నాయకులు, కురుమ సమాజ ప్రతినిధులు, యువత, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ....

దొడ్డి కొమురయ్య కురుమ తెలంగాణ రైతాంగ సాయిదా పోరాటంలో తొలి అమరుడు గా చరిత్రలో నిలిచారని తెలిపారు. రైతుల హక్కులు సామాజిక న్యాయం సమానత్వం కోసం చేసిన పోరాటం తరతరాలకు ఆదర్శమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన తొలి దశ మలిదశ ఉద్యమం దొడ్డి కోమరయ్య పోరాటం స్ఫూర్తితో సాగిందని



అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడం ప్రతి ఒక్కరు బాధ్యత అని అన్నారు. అనంతరం ఆయన జీవిత చరిత్ర, తెలంగాణ రైతాంగ పోరాటంలో చేసిన త్యాగం, అణగారిన వర్గాల కోసం చేసిన పోరాటాన్ని స్మరించుకున్నారు. దొడ్డి కొమురయ్య బహుజన సమాజానికి గర్వకారణమని, ఆయన చూపిన పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. సమాన హక్కులు, సామాజిక న్యాయం, అణగారిన వర్గాల అభివృద్ధి కోసం ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. దొడ్డి కొమురయ్య త్యాగాలను స్మరించుకుంటూ బిసి సంక్షేమ సంఘం ఎల్లప్పుడూ అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడుతుందని గణం నర్సింహా కురుమ తెలిపారు. దొడ్డి కొమురయ్య అమరుడికి జోహార్లు అంటూ నినాదాలు చేశారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నారాయణపురం గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, ఉపసర్పంచ్ పల్లె మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నర్సింహా, మాజీ ఎంపీటీసీ బచ్చనగోని గాలయ్య యాదవ్, కుమ్మరి హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సిలివేరు అంజయ్య, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, కొత్తగూడెం గ్రామ పంచాయతీ వార్డ్ మెంబర్ గణం శివ శంకర్, కలకొండ సంజీవ, పల్లె గోపాల్ రెడ్డి, శికిలమెట్ల ప్రభాకర్, బైకన్ నరేందర్ యాదవ్, రహీమ్ షరీఫ్, మందుగుల బాలకృష్ణ, పాశం రామ్, గునిగంటి రాజు, ఇదే మల్లయ్య, కొండ రవి, రాసాల యాదయ్య, వడ్డేపల్లి ప్రసాద్, హర్షద్, తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచలో కాంగ్రెస్పై అసత్య ప్రచారం రాజకీయ కుట్రలను ఖండిస్తూ నిరసన






పాల్వంచ ప్రతినిధి ఏప్రిల్ 3. (విజన్ ఆంధ్ర) : పాల్వంచ టౌన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు పాల్వంచ అంబేద్కర్ సెంటర్ వద్ద తెలంగాణ రాష్ట్ర గౌరవ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారిపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారం, రాజకీయ కుట్రలను ఖండిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించబడింది.

ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్ (కల్వకుంట్ల తారక రామారావు) మరియు హరీష్ రావు దిష్టిబొమ్మలను దగ్ధం చేస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడిన పాల్వంచ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు .మాట్లాడుతూ ప్రజల కోసం పనిచేస్తున్న నాయకులపై దుష్ప్రచారం చేయడం రాజకీయ దివాళా చర్య అని పేర్కొన్నారు. పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారు రాజకీయాల్లో ఉన్నంత కాలం దీ=ా పార్టీ తెలంగాణ లో అధికారం లోకి రానివ్వడనే దుగ్ధతో పొంగులేటి శ్రీనివాస రెడ్డి ని టార్గెట్ చేసి తద్వారా రేవంత్ రెడ్డి కి అండగా వున్న శ్రీనివాస రెడ్డి ని బలహీన పర్చాలని మరియు ప్రజా ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను చూసి భయపడుతున్న ప్రతిపక్ష నాయకులు అసత్య ఆరోపణలకు దిగుతున్నారని ఆయన అన్నారు.

ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని, ఇటువంటి రాజకీయ కుట్రలను తీవ్రంగా ఖండిస్తూనే ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్వాల శ్రీనివాస రావు,కాల్వ భాస్కర్,బట్టు మురళి నాయక్, కొండం వెంకన్న, బానోత్ రాము నాయక్,భువన సుందర రెడ్డి,గుండు రవి, బట్టు లక్ష్మణ్, ఆవుల మధు,భూక్యా గిరి ప్రసాద్, కట్టప్ప, కాపా శ్రీను,అశోక్, శోభన్ బాబు మరియు కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బయ్యారం గ్రామానికి చెందిన లబ్ధిదారునికి సి.ఎం.ఆర్.ఏఫ్ చెక్కు పంపిణీ

**- ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం లాంటిది**

**- ఎం.ఎల్.సి. డాక్టర్ వంటేరు యాదవరెడ్డి**



గజ్వేల్, 03 ఏప్రిల్ 2026 (విజన్ ఆంధ్ర) సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం బయ్యారం గ్రామానికి చెందిన గోపు ఎలియాస్ రెడ్డికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సి.ఎం.ఆర్.ఏఫ్) చెక్కును శుక్రవారం నాడు అందజేశారు. గత ఏడాది అనారోగ్యానికి గురైన ఎలియాస్ రెడ్డి ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందారు. వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం కోరుతూ ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ దరఖాస్తును పరిశీలించిన ప్రభుత్వం, బాధితుడికి సహాయ నిధిని మంజూరు చేసింది. ఈ మేరకు శుక్రవారం గజ్వేల్‌లో ఉమ్మడి మెదక్ జిల్లా ఎం.ఎల్.సి. డాక్టర్ వంటేరు యాదవరెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారునికి సి.ఎం.ఆర్.ఏఫ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎం.ఎల్.సి. మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్య భద్రత కోసం ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయం ఎంతో ఊరటనిస్తుందని, ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం లాంటిదని పేర్కొన్నారు. తమకు ఆర్థికంగా అండగా నిలిచిన ప్రభుత్వానికి, సహాయం మంజూరు అయ్యేలా కృషి చేసిన నాయకులకు లబ్ధిదారుడు ఎలియాస్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మద్దూరి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# బాల్కొండకు తెలంగాణ పబ్లిక్ స్కూల్ కోసం విన్నతి



బాల్కొండ విజన్ ఆంధ్ర (ఆర్. సి ) ఏప్రిల్ 03: నిజామాబాదు జిల్లా బాల్కొండ నియోజకవర్గ కేంద్రం లో తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు చేయాలని కోరుతూ బాల్కొండ ఏం. ఎల్. ఏ మాజీ మంత్రి వర్యులు ప్రశాంత్ రెడ్డి గారికి మేజర్ గ్రామపంచా యతీ స్థానిక సర్పంచ్ గాండ్ల రాజేష్ గారి నాయ కత్వంలో గ్రామ పంచాయతీ పాలకమండలి ఎమ్మెల్యే గారికి వినతి పత్రాన్ని శుక్రవారం వారం రోజు సమ ర్పించారు.ఇది ఇలా ఉండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా నియోజకవర్గ కేంద్రానికి ఒకటి మంజూరు చేయబోతున్న తెలంగాణ పబ్లిక్ స్కూల్ కొరకు మన బాల్కొండ మండల కేంద్రములో అను వైన స్థలం మరియు అద్భుతమైన మరియు అవసర మైన అధ్యాపక బృందం కలిగి ఉన్నందని

**ఆర్థికంగా దెబ్బ తిన్న బాల్కొండ**

గతంలో మండలాల వ్యవస్థ ఏర్పాటు అయిన తర్వాత బాల్కొండ నియోజకవర్గం ఆర్థికంగా తీవ్ర నష్టం జరిగింది దీనికి ప్రధాన కారణం ఆదాయం గల రెవెన్యూ గ్రామాలన్నీ వివిధ మండలాల్లోని వెళ్లి పోవడంతో బాల్కొండ ఆర్థికంగా చాలా దెబ్బతిందని తిరిగి బాల్కొండ ఆర్థికంగా అభివృద్ధి కావాలంటే విద్యాపరంగా బాల్కొండలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు అయితే రవాణా పరంగా వాణిజ్యపరంగా అభివృద్ధి చెందుతుందని సర్పంచ్ గాండ్ల రాజేష్ వివరించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు గురించి అన్ని పార్టీల ముఖ్య నాయకులు రాజకీయ లకు అతీతంగా ప్రభుత్వా దృష్టికి తీసుకువెళ్లాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా సాయి గాయత్రి విద్యాలయ 6వ వార్షికోత్సవ వేడుకలు

**- అలరించిన పాఠశాల విద్యార్థుల నృత్య ప్రదర్శనలు**

మునగాల విజన్ ఆంధ్ర లక్ష్యంతో కూడిన విద్య విజయానికి తొలిమెట్టుగా నిలుస్తుందని కె ఆర్ ఆర్ డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్, సాయి గాయత్రి విద్యాలయ చైర్మన్ అర్వపల్లి శంకర్ అన్నారు, గురువారం రాత్రి మండల కేంద్రంలో సాయి గాయత్రి విద్యాలయ నందు నిర్వహించిన 6వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ, విద్యార్థినీ విద్యార్థులకు ఒత్తిడి లేని విద్య అందించేందుకు తరగతి గదిలో ఉపాధ్యాయులు, ఇంటివద్ద తల్లిదండ్రులు కృషి చేయాలని తద్వారా విద్యార్థుల మానసిక స్థితిగతుల్లో మంచి పురోగతి ఉంటుందన్నారు, ప్రస్తుత సమాజంలో ఏఐ టెక్నాలజీ విస్తృతంగా ప్రాచుర్యంలో ఉందని పాఠశాల దశ నుండే విద్యార్థులు సాంకేతికత కలిగిన ఏఐ టెక్నాలజీనిఅందిపుచ్చుకునేందుకు కష్టపడాలన్నారు, విద్యార్థి విద్యార్థులు స్మార్ట్ ఫోన్లో వాడకాన్ని మంచి



పనుల కంటే చెడు పనులకే ఎక్కువగా ఉపయోగిస్తున్నారని కావున తల్లిదండ్రులు స్మార్ట్ ఫోన్లో వాడకంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటూ వాటిని వీలైనంతవరకు నివారించేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు ఒక మారుమూల మునగాల మండల కేంద్రంలో గత6 సంవత్సరాల క్రితం ప్రశాంతమైన ప్రకృతి వాతావరణంలో కార్పొరేట్ స్థాయిలో సాయి గాయత్రి విద్యాలయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలను స్థాపించ మారుతున్న కాలానికి అనుగుణంగా పాఠశాలను తీర్చిదిద్ది మండలంలోని పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు చక్కటి ఇంగ్లీష్ మీడియం విద్యను అందిస్తున్నామన్నారు,ఈ సందర్భంగా సాయి గాయత్రి విద్యాలయ చైర్మన్ అర్వపల్లి ఉషారాణి, కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటయ్య, మునగాల పిఏసిఎస్ మాజీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, మునగాల ఉప సర్పంచ్ కాసర్ల వెంకటేశ్వర్లు, విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి ఓరిగంటి రవి, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరై మొదటగా జ్యోతి ప్రజ్వలన చేసి వార్షికోత్సవ వేడుకలు ప్రారంభించగా, అతిథుల ఉపన్యాసం అనంతరం

పాఠశాలలో విద్యనిభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులు వివిధ పాటలకు చేసిన డ్యాన్సులు వివిధ నృత్య శాస్త్రీయ మరియు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి, ఈ కార్యక్రమంలో సాయి గాయత్రీ విద్యాలయ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

